1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | జులై 04, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ - నల్లగొండడెస్క్



మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో జరిగే సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి బుధవారంమండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాష్ట్ర రాజకీయాల పరిస్థితులు ప్రజలు రైతాంగం మహిళలు యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై క్లుప్తంగా చర్చించి భౌతికంగా భౌగోళికంగా ఉన్న వాస్తవాలను దేశానికి ప్రమాదం పొంచి ఉన్న మతోన్మాద మత రాజకీయాల గురించి క్లాసులు వివరించబోతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య పి రాజు, వెంకటమ్మ, రాములమ్మ, వెంకటయ్య, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా అమలుపై అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



రైతు భరోసాపై మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో బుధవారం పీఏసీఎస్ చైర్మెన్ తేర మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. రైతులు పాల్గొని 10 ఎకరాల లోపు, అదే విధంగా కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు డీఆర్ఎ జి శ్రీనివాస్,సీనియర్ ఇన్‌స్పెక్టర్ అయుబ్, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి ఆర్ పాండు, సీఈవో వెంకటేశ్వర్ రెడ్డి, సిబ్బంది ప్రభాకర్, భిక్షం ,మహేష్ ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవంలో...
ఈ ఏడాది 66.6 లక్షల మొక్కల లక్ష్యం

● కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



వనమహోత్సవం కార్యక్రమం కింద ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో 66 లక్షల ఆరువేల మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని నిర్దేశించినట్టు కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు .బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనమహోత్సవం కింద నాటిన ప్రతి మొక్క బతకాలని, మొక్కల సంరక్షణ విషయమై ఫీల్డ్ అసిస్టెంట్ మొదలుకొని మేట్ వరకు శిక్షణ ఇవ్వాల్సిందిగా డీఆర్‌డీఓను ఆదేశించారు. ఎక్కడ అటవీ భూములు అన్యాక్రాంతం కావడానికి అవకాశం ఇవ్వకూడదన్నారు. ఎఫ్ఆర్వోలు వారి పరిధిలో అటవీ భూముల సరిహద్దులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇసుక రవాణాలో అక్రమాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తాగునీరు, శానిటేషన్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని, గురువారం ఉదయం 9 నుండి 11 వరకు గ్రామ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి , అనంతరం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల లోపు తాగునీటి ట్యాంకులు, లీకేజీలు, మరమ్మతులు అన్నిటినీ పరిశీలించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రెండు చోట్ల అంటువ్యాధులపై అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. కొత్త చట్టాలు అమలులోకి వచ్చినందున పోలీస్ అధికారులు అందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర, డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, రెవెన్యూ, పోలీస్, అటవీశాఖ అధికారులు, మండలాల నుండి ఆర్డీవోలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు, అటవీ శాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


హాస్టల్ ఇల్లు లాంటిది.. విద్యార్థులను బిడ్డల్లా చూసుకోవాలి

ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ విద్యనభ్యసించే విద్యార్థులు అందరూ దారిద్ర్య రేఖకు దిగువనున్న వారే ఉంటారని, హాస్టల్ వార్డెన్ గా పనిచేసే అధికారులకు తల్లికున్నంత ఓపిక ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్లో అన్ని సంక్షేమ హాస్టళ్ల వెల్ఫేర్ అధికారులు,కేజీబీవీ పాఠశాలలు, మోడల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. భోజనం విషయంలో ఎక్కడ రాజీ పడవద్దన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ఇంచార్జ్ అధికారులు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర రావు, హౌసింగ్ పిడి రాజ్ కుమార్,డిఈఓ భిక్షపతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు,కెజిబివి పాఠశాలలు, మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

మాడిన అన్నం తినేదెట్లా..?

● కేజీబీవీలో నాసిరకం భోజనం,నీళ్ల కూర
● తినలేక అవస్థ పడుతున్న విద్యార్థినులు

నవతెలంగాణ- వేములపల్లి



మంచి పోషకాహారం అందించి, నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అధికారుల నిర్లక్ష్యపు నీడలో నడుస్తున్నాయి. పాఠశాలలో సమస్యలను బయటకు చెప్పుకోకుండా విద్యార్థులను భయపెడుతూ గుట్టుగా నాసిరకం భోజనం అందిస్తున్న వైనం మండల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వెలుగులోకి వచ్చింది.

వేములపల్లి మండలానికి చెందిన కేజీబీవీ మాడుగుల పల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో నిర్వహిస్తున్నారు. పాఠశాలలో 6 నుండి ఇంటర్మీడియట్ వరకు 444 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి ఆహారం అందించేందుకు ఐదుగురు వంట సిబ్బందిని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మెనూ పాటించకుండా ఆహారం అందిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాల ప్రత్యేక అధికారి నిర్లక్ష్యం వల్లే నాసిరకం భోజనం అందిస్తున్నారని ఈ విషయాన్ని బయటకు చెప్పకుండా విద్యార్థులను భయపెడుతున్నట్లు వాపోతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలోహాస్టల్ పరిశీలించగా మాడిపోయిన అన్నం, నీళ్ల కూరలు కనిపించాయి. మినరల్ వాటర్ వాడకుండా మిషన్ భగీరథ నీటిని వాడుతున్నారు. వండిన అన్నం బాగో లేకపోవడంతో అర్ధాకలితో విద్యార్థులు అల్లాడుతున్నారు. ఈ విషయమై తరచుగా తమ పిల్లలను చూసుకోవడానికి వచ్చిన తల్లిదండ్రులకు చెప్పి విద్యార్థినులు దు:ఖిస్తున్నట్లు సమాచారం. మెనూ పాటించడంలో అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నట్లు సమాచారం. పోషకాలతో కూడిన ఆహారం అందించకపోవడం వల్ల బాలికలు తరచుగా అనారోగ్యం పాలవుతున్నారు. ఈ విషయమై అధికారులు దృష్టి సారించి ప్రత్యేక అధికారి పై చర్య తీసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరుతున్నారు.



బియ్యం క్వాలిటీ లేకపోవడం వల్ల అన్నం సమస్య
ఎస్ఓ వసంతకుమారి

బియ్యం క్వాలిటీ లేకపోవడం వల్ల అన్నం సరిగా కావడం లేదు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. కూరగాయలు ఎం సప్లై చేస్తే అవే వండవలసి వస్తుంది. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.



ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసిన వారికి నిరంతర గుర్తింపు

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ -కట్టంగూర్

ప్రజా ప్రతినిధుల పదవీకాలం ఐదేళ్లు అయినా ఏ స్థాయిలోని ప్రజా ప్రతినిధి అయిన తాను పదవిలో ఉండగా ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పరితపించి పనిచేసిన వారు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండల పరిషత్ అధ్యక్షుడు జెల్లా ముత్తిలింగయ్య తో పాటు పాలకవర్గ ఎంపీటీసీల పదవీకాలం ముగిసిన సందర్భంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీకాలం ముగిసిన ప్రజాప్రతినిధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా పనిచేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావించాలన్నారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేయడం ఎంతో సంతృప్తిని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తో పాటు ఎంపీటీసీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాశరావు, తాసిల్దార్ గుగులోతు ప్రసాద్, కార్యాలయ పర్యవేక్షకుడు చింతమల్ల చలపతి, మాజీ జెడ్పిటిసి, ఎంపీటీసీ మాద యాదగిరి లతోపాటు మండల వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్దిదారులకు మంజూరైన చెక్కులను బుధవారం మండల కేంద్రంలోని పి.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 96 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

విద్యాసంస్థల బందుకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు

● సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్షను నిర్వహించాలని, లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, రాష్ట్రాలకే పరీక్షలు నిర్వహించుకునే అధికారం కల్పించాలనే పలు డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన దేశవ్యాపిత విద్యా సంస్థల బంద్‌కు సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఉన్నత చదువులకోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం గతం నుండి తీవ్రంగా విఫలమవుతున్నదని పేర్కొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, గతంలో మాదిరిగానే మెడికల్ అడ్మిషన్లు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అనుమతివ్వాలని దేశ వ్యాపితంగా పెద్ద ఎత్తున నిరసనలు జరుగుతున్నాయని, విద్యార్థుల ఆందోళనలపై ఉక్కుపాదం మోపుతున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు ఇంత నష్టం వాటిల్లుతున్నా రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు, బీజేపీ ఎంపీలు, శాసనసభ్యులు నోరు మెదపకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో విద్యా సంస్థల బంద్ను బలపర్చడంతో పాటు, విద్యార్థులు, యువతీ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు అన్ని వార్డుల్లోనూ ప్రజా వాణి : కమిషనర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నెల 4న ఉదయం 9 నుండి 12 గంటల వరకు మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోనీ 48 వార్డులలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న రక్షిత మంచినీటి సరఫరా, పారిశుధ్యం, వీధిదీపాలు, రోడ్ల, ఆరోగ్య సీజనల్ వ్యాధులు తదితర సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవాలని కోరారు. వార్డులో ఉండే ఎఎన్ఎంలు, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్ హాజరు కావాలని కోరారు. సమావేశంలో హెల్త్ అసిస్టెంట్ ఎ.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేయూకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నందికొండ మున్సిపాలిటీ 3వవార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నందికొండ మున్సిపాలిటీలోని మూడవ వార్డులో ప్రతి గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోని తమ సమస్యల్ని పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు

ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధిని సమీక్షించి ప్రజల పక్షాన ఉంచండి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ -నకిరేకల్

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను అభివృద్ధిని సమీక్షించి ప్రజల పక్షాన ఉంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కళ్ళు రామచంద్రారెడ్డి ఆడిటోరియంలో ఆ పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నిర్మాణంపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రైల్వే బొగ్గు గనులు, విద్యుత్ తదితర కార్మిక చట్టాలు వంటివి ప్రైవేటు పరం చేసి కార్పొరేట్ శక్తుల ఎజెండా గా మార్చి ఈ దేశాన్ని అస్థిరపరచడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. మణిపూర్ లాంటి రాష్ట్రాలలో మహిళలపై లైంగికదాడులు, అవమానాలు జరుగుతుంటే ప్రధానమంత్రి నేటికీ నోరు విప్పడం లేదన్నారు. పార్లమెంట్ లో కూడా అసత్యాలు మాట్లాడుతున్నాడన్నారు.దేశంలో నీట్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ పేపర్ లీకేజీలను అరికట్టకుండా వాటికి పాల్పడ్డ వారిని శిక్షించకుండా విద్య వ్యవస్థ గురించి నిర్వీర్యం చేయడంలో ఒక భాగమే నన్నారు.తెలంగాణలో బొగ్గు గనులను సింగరేణి సంస్థకు అప్ప చెప్పకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పాలని ఇక్కడ గెలిచిన ఎంపీ కిషన్ రెడ్డి ద్వారా అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను రైతు భరోసా రుణమాఫీ అర్హత గల రైతన్ననికి అందజేసి ఆదుకోవాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ములకలపల్లి రాములు బోధించారు.ఈ తరగతులలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, శాలిగౌరారం మండల కార్యదర్శి చనకాని మల్లయ్య, మాజీ ఎంపీపీ మరి వెంకటయ్య, లకపాక రాజు, గుడుగుంట్ల బుచ్చి రాములు, లక్ష్మి వంటపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బాలునాయక్ జన్మదిన వేడుకలు


దేవరకొండ


దేవరకొండ


కొండమల్లేపల్లి

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని చింతపల్లి కొండమల్లేపల్లి, దేవరకొండ ,దిండి చందంపేట ,పీఏ పల్లి మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా దేవరకొండకు వచ్చిన ఎమ్మెల్యే బాలు నాయక్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమలతో ఘన స్వాగతం పలికారు. ప్రజలే తన కుటుంబం, వారి సంక్షేమమే లక్ష్యంగా బ్రతికినంత కాలం మీతోనే మా ప్రయాణం అని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజా హితం కోరి సంక్షేమ పథకాలు ప్రతి గుమ్మానికి చేరే లాగా పనిచేస్తానన్నారు. దేవరకొండ పట్టణంలోని పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో పాల్గొని, కేక్ కట్ చేశారు.

కొండమల్లేపల్లి : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం కొండమల్లేపల్లి మండల జడ్పిటిసి తనయుడు పసునూరి యుగంధర్ రెడ్డి, పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో ఉన్నటువంటి సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసినటువంటి అన్నదానాన్ని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉటుకూరి వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు మాడుగుల యాదగిరి, భీమ్ సింగ్ మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్, మైనంపాటి అశ్విన్ రెడ్డి, కొడిదాల వెంకటయ్య, పాఠశాల నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు సందర్భంగా బుధవారం కొండమల్లపల్లి పట్టణంలో స్థానిక ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఎమ్మెల్యే బాలునాయక్ తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్కు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దుదిపాల వేణుధ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన్ రెడ్డి, నాయిని మాధవరెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి,సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, ఎంపీటీసీ జగన్ నాయక్, రాణి రాజు, మాజీ సర్పంచులు అందుగుల ముత్యాలు, ఇస్లావత్ రాకేష్ నాయక్, గడ్డం శ్రీరాములు, పంది రుద్రమ శ్రీను, భీమ్ సింగ్, రాములు నాయక్, రాము నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్, ఏకుల సురేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లి : మండలంలోని మాల్ మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ ఆధ్వర్యంలో, గోడకొండ్ల కురుమేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం ఆధ్వర్యంలో , మాజీ జెడ్పీటీసీ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బాలునాయక్ మండల కేంద్రానికి చేరుకుని కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు కేకును తినిపించారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. మండల కేంద్రంలోని ఆయా గ్రామ పంచాయతీల కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం.. ఎస్ ఎల్ ఎం ఎస్ హాస్పిటల్ మరియు బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభిమానులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వందమంది కార్యకర్తలు, అభిమానులు రక్తదాన పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, మండలాధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎరుకలి వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి హరినాయక్,మాజీ ఎంపీపీ రవి నాయక్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, రాటకొండ నరేంద్ర ప్రసాద్, నాదిరి రమేష్, మాజీ సర్పంచ్ లు కుర్మేటి బజారు, గౌని జంగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

హరితహారం...

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుక సందర్భంగామండలంలోని మాల్ వెంకటేశ్వర నగర్ గోడుకొండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ లో బుధవారం తాజా మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో హరితహార కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న రోగులకు పండ్లను బ్రెడ్లు పంపిణీ చేశారు. వృద్ధులు, వితంతువులు ,వికలాంగులకు కూడా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు ఖలీల్ బేగ్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, రామిడి నాగేష్, మాస భాస్కర్, బెదరకోట భాస్కర్, పాలకుల కృష్ణయ్య, మండల వైద్యాధికారి వంశీకృష్ణ సిహెచ్ఓ నరహరి, హెచ్ఈఓ వెంకటాచారి, సూపర్వైజర్ అమృతమ్మ, స్టాఫ్ నర్స్ హైమావతిపాల్గొన్నారు.


కొండమల్లేపల్లి


చింతపల్లి


చింతపల్లి



దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో
వంద పడకలు కేటాయించాలి

● ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ - దేవరకొండ

పెరుగుతున్న రోగుల సంఖ్యకనుగుణంగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే సర్వే భాగంగా బుధవారం దేవరకొండ ప్రభుత్వ దవఖానను కమిటీ సందర్శించి మాట్లాడారు. ఆసుపత్రిలో రోగులతో , వైద్య బృందంతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. దేవరకొండ ప్రాంతంలో నిరుపేద గిరిజనులతో కూడుకున్న ఒక సమూహమని ఈ ప్రాంత ప్రజలంతా దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారే అన్నారు.రోగుల తాకిడి ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వాసుపత్రి పై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని అదనంగా 100 పడకలు కేటాయించాలని కోరారు. వైద్యులు సమయపాలన పాటించి సకాలంలో వైద్యం అందించాలన్నారు.ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. మౌలిక వసతుల ప్రతిస్తంభన కనపడుతుందని, మంచినీటి సౌకర్యంతో పాటు మౌలిక వసతులను కల్పించాలన్నారు. అదనంగా డయాలసిస్ బెడ్స్ ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు పద్మ, పుష్పలత,లక్ష్మి, విజయ్, కెవిపిఎస్ రమణ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

కొబ్బరికాయల వేలం ఖరారు

నవతెలంగాణ- చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు, పూజా సామగ్రి, లడ్డు, పులిహోర ప్రసాదంలు అమ్ముకునేందుకుగాను బుధవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో ఏడు లక్షల 15వేల రూపాయలకు భువనగిరికి చెందిన బచ్చు బాల ప్రభు దక్కించుకున్నారు. గత ఏడాది కంటే ఇరవై వేల రూపాయలు తక్కువగా ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మదాయ పరిశీలకురాలు వెంకటలక్ష్మి, ఆలయ మేనేజర్ నాగిరెడ్డి. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధా పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
గురువారం | జులై 04, 2024 | www.navatelangana.com

రైతుల సహకారాలతోనే సహకార సంఘాల అభివృద్ధి



నవతెలంగాణ-చిలుకూరు

రైతుల సహాయ సహకారలతోనే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని చిలుకూరు సహకార సంఘం అధ్యక్షులు అలసకాని జనార్ధన్, బేతవోలు సహకార సంఘం అధ్యక్షులు బజ్జూరి రవీందర్ రెడ్డి పాలేఅన్నారం సహకార సంఘం చైర్మన్ కొండా సైదయ్య అన్నారు. బుధవారం మండలంలోని చిలుకూరు పేదవోలు పాలే అన్నారం గ్రామాలలో సహకార సంఘాల రైతుల సదస్సులో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే సహకార సంఘాలు రైతుల వల్లనే దినదిన అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ జి శ్రీనివాసరావు జిల్లా అధికారులు అంబేద్కర్ ఎస్ కే బడే సాబ్ ఆయా సంఘాల సీఈఓ లు సిలువేరు లక్ష్మీనారాయణ ఎస్ కే పాషా సాకి వెంకటేశ్వర్లు ఆయా సంఘాల సిబ్బంది ఆయా సంఘాల డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని నయానగర్ బాప్టిస్ట్ చర్చ్‌లో ఇండియన్ క్రిస్టియన్ డేను యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భారతీయ క్రిస్టియన్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ వి యేసయ్య, మున్సిపాలిటీ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యులు వంటపాక జానకి ఏసయ్య, సీనియర్ పాస్టర్ రెవ సిహెచ్ లూకా కుమార్, క్రైస్తవ నాయకులు పంది తిరుపతయ్య, పాస్టర్స్ శ్రీనివాస గౌడ్, కర్ల ప్రభుదాస్, డేవిడ్ రాజ్, చిలుకూరు అబ్రహం, పౌలు చారి, వినోద్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో.. వ్యతిరేకుల సందడి

- దామన్నకు వ్యతిరేకంగా పని చేసిన వారికి ప్రాధాన్యత !
- జీర్ణించుకో లేకపోతున్న కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ ఎన్నికలలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి వ్యతిరేకంగా పనిచేసిన వారంతా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి ఒకే వేదికపై సందడి చేస్తున్నారు. గడిచిన ఎన్నికలలో బీఆర్‌యస్ పార్టీలో ఉంటూ గ్రామాలలో, పట్టణాలలో దామోదర్‌రెడ్డి మెజార్టీని అడ్డుకున్న వారంతా ఇటీవల కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుతం పార్టీలో చేరిన వారితో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో ఎన్నికల వార్ నడిచింది. నియోజకవర్గ పరిధిలోని మెజార్టీ గ్రామాలలో, వార్డులలో దామోదర్ రెడ్డికి యాంటీగా పనిచేసిన వారంతా నేడు కాంగ్రెస్‌లో చేరి దామన్న పక్కనే వేదికపై సీటు పంచుకోవడాన్ని కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఇతర పార్టీలకు కోవర్టుగా పనిచేసిన వారిని కూడా దామన్న ఏమీ అనకుండా వారిలో పశ్చాత్తాపం రావాలని ఆశించారు. వారితో పాటు బీఆర్‌యస్, ఇతర పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరి పెత్తనం చేలాయిస్తుండడంతో దామన్నకు నమ్మకంగా పనిచేసిన వారంతా కూడా తట్టుకోలేక పోతున్నారు. ప్రధానంగా దామన్న ఓటమిలో భాగస్వామ్యం అయిన వారంతా వేదిక మీద ఆయన పక్కన ఆసీనులై ఉంటుండగా.. గత పది సంవత్సరాల నుండి పార్టీ వీడకుండా దామన్న కోసం పని చేసిన వారు ఇటివలే జరుగుతున్న పలు కార్యక్రమాలలో వేదిక క్రింద ఉండడాన్ని కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా దామోదర్ రెడ్డి వెంట ఉంటూ పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రతి ఎన్నికలలో పార్టీ కోసం శ్రమిస్తూ నేటికి కూడా ఎలాంటి పదవులు ఆశించకుండా దామన్నే సర్వస్వంగా తిరుగుతున్న వారికి నేటి బిఆర్‌యస్ నాయకుల, కౌన్సిలర్ల వలసలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇందులో భాగంగానే 8 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం వరకు ఎలాంటి పదవులు ఇవ్వక పోయినప్పటికీ పార్టీ శ్రేణులు మౌనంగానే ఉంటూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నాయి. ఇది కాక కనీసం చిన్న చిన్న పనులు కూడా చేయించుకోలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. కాగా దామన్నకు వ్యతిరేకంగా పనిచేసి పార్టీలో చేరిన వారికి మాత్రం కొద్దిగా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. గడచిన అసెంబ్లీ ఎన్నికలలో సూర్యాపేటటౌన్‌తో పాటు గ్రామాలలో గట్ల రాజకీయాలతో పెంచుకున్న కక్షలు, ఘర్షణలకు పాల్పడినవారు నేడు దామన్న సరసన ఊరేగడాన్ని కార్యకర్తలు సహించలేక పోతున్నారు. ఇంకొందరైతే తమ కబ్జాలను, పలు అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాలను కాపాడుకోవడంతో పాటు రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి పదవులను ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వ్యతిరేకంగా పనిచేసిన వారు నేడు నేరుగా రెడ్ హౌజ్, వైట్ హౌజ్‌లకు వెళ్లడంతో పాటుగా ఇటీవలే జరుగుతున్న పార్టీ కార్యక్రమాలలో అధికంగా వారే వేదికలపై కనిపిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంకొందరు మాత్రం పార్టీని, దామన్నను డ్యామేజీ చేసే పనిలో భాగంగా కొంతమంది అధికారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇదిగాక దామన్నకు సన్నిహితంగా ఉండే వారి పట్ల లేనిపోని చాడీలు చెబుతూ వారి మధ్య దూరం పెరిగేందుకు కుట్రలు చేస్తున్నట్లు సమాచారం. కావాలని సంబంధంలేని వ్యవహారాల్లో జోక్యం చేసుకుని దామన్న సన్నిహితులతో దుర్భాషలాడి వారి మనసులను గాయపరుస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే బీఆర్‌యస్ నుండి 15 మందికి పైగా కౌన్సిలర్లతో పాటు ఇంకా పలు గ్రామాలు, మండల కేంద్రాలకు చెందిన బీఆర్‌యస్ ప్రజాప్రతినిధులు భారీగా కాంగ్రెస్‌లో చేరిన విషయం తెల్సిందే. కాగా పార్టీలో చేరిన వారి వార్డులలో గ్రామాల్లో ఇప్పటికే కాంగ్రెస్‌కు చెందిన వార్డు ఇన్‌చార్జిలు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు ఆశావహులు వున్నారు. పార్టీలో ఎక్కడ చూసినా వ్యతిరేకుల సందడితో పాటు చేరికలు భారీగా ఉండడంతో తమకు పదవులు దక్కుతాయా లేదా అనే బెంగ వారిలో నెలకొంది. మరి ఈ క్రమంలో బహుబలి సినిమాలో కట్టప్ప మాదిరిగా గతంలో దామన్నకు వెన్నుపోటు పొడిచి.. తిరిగి పార్టీలోకి వస్తున్న వారితో పాటు పది సంవత్సరాలుగా తన వెంట ఉన్న వారి మధ్య ఏ మేరకు సఖ్యత కొనసాగుతుందో వేచిచూడాలి. కాగా గత పది సంవత్సరాల బీఆర్‌యస్ పరిపాలనలో పలు రకాల ఆశలతో మధ్య పెట్టిన వాటిని కాదని తన కోసం పని చేసిన ప్రతి ఒక్కరి ముఖ చిత్రం తన గుండెల్లో పదిలంగా ఉందని వారికి తొలి ప్రాధాన్యత, అవకాశం ఉంటుందని దామన్న పలు సందర్భాల్లో చెబుతూ వస్తున్నారు. వారి పట్ల దామన్న ఏం డిసైడ్ చేస్తారో వేచి చూడాలి.



ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి

- రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతాం
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రజా సమస్యలపై మోడీ మాట్లాడకుండా ప్రతిపక్ష పార్టీలపై ఎదురు దాడి చేయడంలో అర్థం లేదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య అన్నారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో నీట్ పరీక్ష పేపర్ లీకేజ్, మణిపూర్ హింస, అగ్నిపత్, రైతాంగ సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే నిరంకుశ పద్ధతులలో మోడీ వ్యవహరించడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లాభాలలో ఉన్న సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, దానికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేసిన పాపాన కాంగ్రెస్ పార్టీ లేదన్నారు. ఇటీవల అనేక జిల్లాలలో కురిసిన భారీ వర్షాల మూలంగా ఇండ్లు, రోడ్లు, పంట కాలువలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతుల రుణమాఫీ చేస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే రుణమాఫీ అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో లక్షలాది మంది పేదలు, మధ్య తరగతి ప్రజలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు,మట్టిపల్లి సైదులు, నగారపు పాండు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్

నవతెలంగాణ-కోదాడరూరల్



నేడు భారత్ బంద్‌ని జయప్రదం చెయ్యాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నీట్ పరీక్ష కౌన్సిలింగ్‌ను ఆపాలని, ఎన్‌ఎటిని రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని, కార్పొరేట్ ఫీజుల దోపిడీని నియంత్రించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నీట్ పేపర్ లీక్ మీద సిటింగ్ న్యాయమూర్తి తో విచారణ జరిపించి బాద్యులను కఠినంగా శిక్షించాలని అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చెయ్యాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్, నాయకులు పాల్గొన్నారు.

మునగాల : ఈ నెల 4న విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బంద్‌లో అన్ని విద్యార్థి యువజన సంఘాలు పాల్గొని విజయవంతం చేయాల ని కోరారు.



అలుగుబెల్లి వెంకట నరసయ్య త్యాగాలు గొప్పవి

- ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

అలుగుబెల్లి వెంకట నరసయ్య త్యాగాలు గొప్పవని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట యోధులు, రైతుకూలీ సంఘ వ్యవస్థాపక సభ్యులు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు అలుగుబెల్లి వెంకట నరసయ్య 2వ వర్ధంతి సందర్భంగా తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గంట నాగయ్య, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు పాల్గొని మాట్లాడారు. అలుగుబెల్లి ఆశయాల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సక్క, ఏఐకేఎంఎస్ డివిజన్ కమిటీ సభ్యులు వీర్య నాయక్, గ్రామ నాయకులు పిట్టల లింగయ్య, వడ్లకొండ నాగయ్య పిడమర్తి ఎల్లయ్య, సంఘం వీరయ్య, అలుగుబెల్లి వాణి, కొరివి మంగమ్మ, పిడమర్తి లక్ష్మి, పిడమర్తి వెంకటమ్మ, పెడమర్తి ఉప్పయ్య, పెడమర్తి లింగయ్యపిడమర్తి నరసయ్య బోల్క గణేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్

నవతెలంగాణ-కోదాడరూరల్



యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించి పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని స్థానిక సీసీ రెడ్డి స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కార్‌వరల్డ్ వీల్ ఎలైన్మెంట్ షోరూమ్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఉన్నత చదువులు చదివిన యువత ప్రభుత్వ కొలువుల కోసమే వేచి చూస్తూ సమయం వృధా చేసుకోకుండా తమకున్న నైపుణ్యాన్ని బట్టి స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు ముడియాల.సతీష్ రెడ్డి,నజీర్ మల్సూర్, శ్రీను, సతీష్, ఉస్మాన్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఎస్సీ హాస్టల్ విద్యార్థి మృతి

- కడుపునొప్పి వాంతితో అస్వస్థత.. అందుబాటులో లేని వార్డెన్
- హాస్పిటల్‌లో మృతి హాస్టల్‌ను సందర్శించిన డీఎస్పీ, ఆర్డీఓ.. వార్డెన్ సస్పెండ్



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి అనుమానాస్పద స్థితిలో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట పట్టణానికి చెందిన మెల్లం శ్యాం కుమార్(13) అనే విద్యార్థి ఆత్మకూరు మోడల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతూ.. గత ఏడాది ఆత్మకూరు ఎస్సీ హాస్టల్‌లో చేరాడు. బుధవారం తెల్లవారుజామున హాస్టల్లో పడుకున్న శ్యాం కుమార్ వాంతులు చేసుకొని కడుపు నొప్పితో ఆస్వస్థతకు గురయ్యాడు. కొద్దిసేపు నొప్పితక్కువ అయిన తర్వాత నిద్రపోయిన శ్యాం కుమార్ తెల్లవారుజామున 5 గంటలకు స్టడీ అవర్ కోసం తోటి విద్యార్థులు నిద్రలేపగా తీవ్ర అస్వస్థతకు గురిఅయ్యాడు. దాంతో ఆందోళన చెందిన తోటి విద్యార్థులు వార్డెన్‌కు ఫోన్ చేయగా అందుబాటులో లేక పోవడంతో హాస్టల్ వర్కర్ల సహాయంతో సూర్యాపేట ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే విద్యార్థి శ్యాంకుమార్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న అతని పెద్దమ్మ చప్పల సైదమ్మ మరియు బంధువులు హాస్పిటల్‌కు వచ్చేసరికి శ్యామ్ కుమార్ చనిపోయినాడని తెలియడంతో శ్యాం కుమార్ మృతిపై అనుమానం ఉన్నదని పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు. మృతుడు శ్యామ్‌కు తల్లి తండ్రులు ఇద్దరూ లేరు. తల్లి మాధవి 6 ఏండ్ల క్రితం చనిపోగా.. తండ్రి రాజు 2 ఏండ్ల క్రితం చనిపోయినట్లు బంధువులు తెలిపారు. శ్యామ్ తన పెద్దమ్మ వద్ద ఉంటూ గత ఏడాది ఆత్మకూరు(ఎస్) మోడల్ స్కూల్‌లో చదువుకుంటూ అక్కడే ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్నట్లు తెలిపారు.

హాస్టల్‌ను సందర్శించిన ఆర్డీఓ, డీఎస్పీ

హాస్టల్ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో సూర్యాపేట ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఎస్పీ రవి బుధవారం హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్‌లో కంపచెట్లు, ఉండడం సరైన వసతులు విద్యుత్ లైట్లు లేనికారణంగా పాములు రావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థులు, వర్కర్లను విచారించారు. వార్డెన్ సక్రమంగా రావడం లేదని గుర్తించారు. వార్డెన్ సస్పెండ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. వార్డెన్ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్డిఓ వార్డెన్ ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.

పాము కాటుతో మృతిచెందిఉండవచ్చని అనుమానాలు

శ్యాం కుమార్ పాముకాటుకు గురై ఉండవచ్చు అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మధ్య రాత్రి మూత్రానికి వెళ్లిన విద్యార్థికి మరుగుదొడ్ల పక్కన ఉన్న కంపచెట్లు కారణంగా పాముకాటుకు గురి అయి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా.. విద్యార్థి మృతి పట్ల విద్యార్థి సంఘాలు హాస్టల్ భవనం ముందు ఆందోళన చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



- జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ సుంకరి శ్రీనివాసరావు

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ సుంకరి శ్రీనివాసరావు అన్నారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపైన పోలీసు కళాబృందంతో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అయన మాట్లాడారు. సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటియం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని పేర్కొన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను, ఫోన్ నెంబర్లను పాస్వర్డ్‌గా పెట్టుకోవద్దని సూచించారు. అనంతరం పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యసై మహేంద్ర నాథ్, సైబర్ సెక్యూరిటీ ఎస్సైలు రాజశేఖర్,అశోక్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం సైదులు, కానిస్టేబుల్ సైదులు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణచారి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం మానేయాలి

- ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి
- జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు ప్లాస్టిక్ సంచుల వినియోగం మానివేసి మార్కెట్‌కు చేతిసంచులు తీసుకుని వెళ్లాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఇంటర్నేషనల్ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే సందర్భంగా బుధవారం స్థానిక 45వ వార్డులో పలు వీధుల్లో చేతి సంచులను పంపిణీ చేసి అనంతరం వార్డు ప్రజలతో మొక్కలను నాటించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటాచారి దంపతులు, తాప్సి రామచంద్రయ్య, జడిగల శేఖర్, ఎండి. లతీఫ్, కందిబండ లక్ష్మి, గుండా సరస్వతి, జడిగల ఎల్లమ్మ, సోమ లింగయ్య, బాజి, కుక్కడపు భిక్షం, మ్రదులగర్ కళ్యాణ్, కొప్పు సందీప్, ముత్యాల అనిల్ పాల్గొన్నారు.



ప్లాస్టిక్ కవర్ల వల్ల కలిగే నష్టాన్ని నివారించాలి: గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్

భూమాతకు ప్లాస్టిక్ కవర్ల వల్ల కలిగే నష్టాన్ని నివారించాలని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్వి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మొక్కలను నాటిన తర్వాత అయన మాట్లాడారు. అనంతరం ర్యాలీని ఎస్వీ కళాశాల నుండి సంతోష్ బాబు చౌరస్తా వరకు విద్యార్థులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకుడు దేవరశెట్టి నాగరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్,సుధాకర్ పివిసి యండి మీలా మహదేవ్, ముప్పారపు నాగేశ్వరరావు, మిర్యాల వెంకటేశ్వర్లు, సోమమాలిని, డాక్టర్ తోట అలేఖ్య, సంపత్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట



ఆత్మకూరు(ఎస్) మండలంలోని ఎస్సీ హాస్టల్‌లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి శ్యామ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏరియా హాస్పిటల్ ఎదుట విద్యార్థి బంధువులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. విద్యార్థి మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా విద్యార్థి మృతదేహాన్ని హాస్పిటల్‌కి తరలించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం, వాచ్ మెన్ కేర్‌టేకర్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారని విమర్శించారు. విద్యార్థి మృతికి కారణమైన వార్డెన్‌ని సస్పెండ్ చేసి విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా హాస్టల్స్‌పై జిల్లా అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. అధికారులు రెగ్యులర్‌గా హాస్టల్స్‌ని విజిట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, జిల్లా నాయకులు తాళ్ల వినయ్, యాతాకుల ప్రవీణ్, వేణు, వెంకట్, అరుణ్, శివ, వంశీ తధితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి: తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు



ఎస్సీ హాస్టల్‌లో 7వ తరగతి విద్యార్థి శ్యామ్ అనుమానాస్పద మృతి పట్ల న్యాయవిచారణ జరిపించి బాలుని కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్సిగేసియా ప్రకటించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ని సస్పెండ్ చేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో శ్యామ్ భౌతిక దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థి మృతి చెందిన విషయం దాచిపెట్టి, విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన వార్డెన్ రవిని వెంటనే సస్పెండ్ చేసి, విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి వెంట నాయకులు భాషిపంగు సునీల్, దారావత్ వెంకటేష్ నాయక్, ఏనిగా సంతోష్ రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి మంత్రిపదవి ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి సభ్యురాలు స్వరాజ్యలక్ష్మి ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేకి, సోనియా గాంధీకి రాహుల్ గాంధీని ట్విట్టర్ ద్వారా కోరినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కష్టకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండదండగా నిలుస్తూ, అనేక కష్టనష్టాలను ఓర్చుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడంలో పద్మావతి రెడ్డి కృషి చేసిందన్నారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ఆమె కష్టపడుతున్నారని, మంత్రి పదవి ఇస్తే జిల్లా వ్యాప్తంగా మరింత అభివృద్ధి చేయడంతో పాటు తన శాఖకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన నియోజకవర్గాలలో కోదాడ నియోజకవర్గం తరపున మహిళా ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీ సాధించిన ఘనత పద్మావతి రెడ్డి ది అన్నారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కోదాడ మరింత అభివృద్ధి చెందెందుకు పద్మావతి రెడ్డికి మంత్రి పదవి తప్పనిసరిని, కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

రైతు భరోసాను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్

నవతెలంగాణ-మఠంపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలవుతున్న విధివిధానాల పేరిట రైతుల ఖాతాలో జమ చేయాల్సిన రైతు భరోసా డబ్బులను జాప్యం చేయడం అన్యాయమన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, కంటు కోటయ్య, పొడిచెట్టి రాము, దాట్ల వీర బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

తండ్రి మరణంతో అనాథగా మారిన బాలిక



నవతెలంగాణ-హుజూర్ నగర్

తండ్రి మరణంలో ఓ బాలిక అనాథగా మిగిలిపోయింది. పట్టణంలోని ఉదారిక్రాంతి కుమార్ భార్య బిడ్డకు జన్మనిచ్చి ప్రసవ సమయంలోనే మరణించడంతో తాగుడుకు బానిస అయ్యాడు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఉదారి క్రాంతి కుమార్ బుధవారం చనిపోవడంతో ఆయన కుమార్తె జోత్స్న స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది. తండ్రికి తల కొరివి పెట్టింది. ఈ విషాద ఘటన చూసిన పలువురు కంటతడి పెట్టుకున్నారు.

పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలో పెండింగ్‌లో ఉన్న ధరణిలోని భూసమస్యలన్నింటిని సత్వరమే పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ బుధవారం కలెక్టర్ హనుమంతు



కె.జెండగేకు తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం వినతిపత్రం అందజేశారు.తక్షణం భూ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు గంగుల శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ- భువనగిరిఅర్బన్

ఈనెల 4న జరిగే భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు కోరారు.బుధవారం సుందరయ్య భవన్‌లో బంద్‌కు అన్ని విద్యాసంస్థలు సహకరించాలని కోరుతూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ విద్యారంగాన్ని చీకటిలోకి నెట్టి వేయడానికి మోదీ సర్కార్ పూనుకున్నదన్నారు.



నీట్ పై సమగ్ర విచారణ జరిపించాలని, నీట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలని,ప్రయివేట్, కార్పొరేట్ ఫీజులను నియంత్రణ చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ ఉదయ్, నాయకులు ఈర్ల కార్తీక్,సతీష్, వరుణ్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసినప్పుడే మంచి గుర్తింపు

- **ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.బుధవారం పోచంపల్లి పురపాలక కేంద్రం బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశం ,జెడ్పీటీసీ కోటపుష్పలత.సన్మానసభకు హాజరై ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి మూడు పర్యాయాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవస్ కోసం అహర్నిశలు కృషి చేసి సమాజసేవ చేశారని కొనియాడారు.పోచంపల్లి మండలం ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ప్రభాకర్ రెడ్డి జెడ్పీ నిధులతో గ్రామాలలోని సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ వంటి పనులు చేయించారన్నారు.మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఎంపీపీ వైస్‌ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేండ్ల కాలంలో భువనగిరి నియోజకవర్గంలో పాటు పోచంపల్లి మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు.ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 15 ఏండ్ల నుండి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ



చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి,అందం లింగంయాదవ్, కందాడి భూపాల్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, వైస్‌చైర్మెన్ లింగస్వామి, పాక మల్లేశం, సామ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో ఎంపీటీసీ సామల వెంకటేష్ మండల ప్రజా పరిషత్ నిధుల నుండి దాదాపుగా రూ.12 లక్షల వ్యయంతో పాఠశాల భవనం నిర్మించగా, ముఖ్యఅతిథిగా భువనగిరి జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవనంతో పాటుగా ఫ్యాన్లులైట్లతో సహా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు బాగా చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఏనుగుసంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సామల వెంకటేష్, అనంతారం గ్రామ మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, విద్యా కమిటీ మాజీ చైర్మెన్ సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అనంతారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొట్టు మల్లేశం,బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి గుమ్ముల మధు, బీఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బొబ్బల మీనారెడ్డి, అనంతారం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వినోద్, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రంగరాజన్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టరు వినోద, ఉపాధ్యాయురాలు సబిత, శోభ, పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, మచ్చ కృష్ణ, సామల గణేష్, పల్లెపాటి నర్సింహ, కృష్ణ, సుబ్బూరి రమేష్, కట్కూరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

భువనగిరి జిల్లాకేంద్రంలో ఈనెల 14, 15వ తేదీలలో ఎస్ఎఫ్ఐ విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ధరావత్ జగన్ కోరారు.మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా తరగతుల కరపత్రాలను ఆయన విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో లావుడియా వెంకటేష్, భరత్,శ్రీకాంత్,రమేష్,రాము, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వీరవెల్లి ఎంపీటీసీకి వీడ్కోలు సమావేశం, సన్మానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని ముస్తాలపెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో వీరవెల్లి ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్యకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.అనంతరం వారిని గ్రామస్తులు పూలమాలలు,శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ఎంపీటీసీ చేసిన సేవలను పలువురు కొనియాడారు.గ్రామాభివృద్ధికి సహకరించిన ఎంపీటీసీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంటపాక యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ వడ్డేమదార్, మాజీ వార్డ్ సభ్యులు గాదం యాదగిరి, బిజినీ లక్ష్మయ్య కానుగు పరమేష్, గ్రామస్తులు మల్లేష్, యాదయ్య, ఉప్పలయ్య మహేందర్, బిక్షపతి, వెంకటేష్, రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు కంచి మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి ఈరబోయిన చంద్రయ్య యాదవ్ పాల్గొన్నారు.

బీసీయాదవ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో బీసీ యాదవ కమ్యూనిటీ హాల్‌ను జెడ్పీ చైర్మెన్



ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి అభివృద్ధి కోసం పాటుపడాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, మాజీ ఎంపీటీసీ మచ్చ మాలతినర్సింహాగౌడ్, యాదవసంఘం అధ్యక్షులు బాలరాజుయాదవ్,యాదవసంఘం నాయకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభంఅనిల్ కుమార్‌రెడ్డిలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఐదుపథకాల హామీలో భాగంగా రైతు రుణమాఫీ, రూ.2లక్షలను 15 ఆగస్టు వరకు మొత్తం రుణమాఫీ చేస్తానని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డికి, మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎంపీటీసీలు తమ సమస్యలను వివరిస్తూ రాబోయే రోజుల్లో ఎంపీటీసీలకు నిధులు



కేటాయించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తన సీడీఎఫ్ నిధుల నుండి ఎంపీటీసీలకు రూ.5 లక్షలిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఏనుగుసంజీవరెడ్డి, మాజీఎంపీటీసీ మచ్చ మాలతినర్సింహాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ మోత్కుపల్లి యాదగిరి, ఉడుత నరేష్, అన్నంపట్ల బాలస్వామి, ఎం. నరేష్, మచ్చ మల్లేష్, బబ్బురి రాజు, నరాల మల్లేష్, నరాలబాలయ్య, మచ్చ బాలయ్య, మాటూరు సంపత్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం కలెక్టర్ హనుమంత్ కే జెండాగే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధరణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ధరణి పెండింగ్ దరఖాస్తులను, ధరణి రిజిస్ట్రేషన్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ పెంచాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చేది రూ.300 వికలాంగులు ఏ విధంగా బతుకుతారు..రూ.300 పెన్షన్‌ను రూ.3000 వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురుపంగ ప్రకాష్ , వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఈ విషయమై ధర్నా నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ ఎలక్షన్‌కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పెన్షన్ పెంచుతాం..వృద్ధులకు, వితంతువులకు రూ.4000, వికలాంగులకు రూ.6000 అని



మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలవుతున్నా పెన్షన్ పెంపు కోసం 44,49,767 మంది లబ్దిదారులు ఎదురు చూస్తున్నారన్నారు.కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 24,84000 లక్షల మందికి ఇప్పటివరకు మంజూరు కాలేదన్నారు..2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరుకు ముందు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17 ను విడుదల చేసిందని, దీనిని రద్దు చేయాలని కోరారు.2015 కంటే ముందు సదరం సర్టిఫికెట్ పొందిన వారికి ఆన్‌లైన్‌లో ప్రింట్ తీసుకునే అవకాశం లేదన్నారు. 2015 కంటే ఉన్న సదరం సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు గుర్తించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.ప్రతినెలా 5 వ తేదీ లోపు పెన్షన్ పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.అంతకుముందు ఏఓ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి, భువనగిరి డివిజన్ కార్యదర్శి గడ్డం యాదగిరి, సంజీవ, శంకర్, మామిడి బగంతరెడ్డి, బర్ల పార్వతి, డి.వెంకటేశం, కే.అంజశ్రీ, పి.గోపి, మాటూరు ఐలయ్య, నాగు నర్సింహ పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని పూజలు

నవతెలంగాణ-రాజపేట

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని కాంక్షిస్తూ కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు, కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెండు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం యాదాద్రిలోని లక్ష్మి నర్సింహస్వామి సన్నిధిలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేక సోమిరెడ్డి, శ్రీకాంత్, దూదిపాల లక్ష్మారెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ స్కూల్‌కు నూతన భవనం నిర్మించాలి

- **ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి**

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కస్తూర్బాగాంధీ స్కూల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి డిమాండ్‌చేశారు. బుధవారం ఐద్వా మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని కస్తూర్బాగాంధీ స్కూల్‌ను వారు సందర్శించి సర్వే



నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని వంట గది, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం రామేశ్వరి మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ స్కూల్‌లో 300 మంది విద్యార్థినులు ఉన్నారని తెలిపారు. తరగతి గదులకు, హాస్టల్‌కు ఒకే భవనం ఉండడంతో విద్యార్థినులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. స్కూల్‌లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాళ్లు బత్తుల జయమ్మ, దొడ్ల ఆండాలు, చింతకింది శారద, ఎమ్‌డి.రేష్మ, సంధ్యారాణి పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై మోడీ స్పందించకపోవడం అప్రజాస్వామికం

నవతెలంగాణ-చౌటుప్పల్

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నీట్ పేపర్ లీకేజీ జరుగుతున్నా మోడి స్పందించకపోవడం అప్రజాస్వామికమని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల మోడి పాలనలో 70 పేపర్ల లీకులు జరగడం సిగ్గుచేటన్నారు. పరీక్ష నిర్వాహకులైన ఎన్‌ఐటీ పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్‌ఐటీ పేపర్ లీకేజీ వల్ల దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారన్నారు. లాంగ్ టర్మ్



కోచింగ్ పేరుతో కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు ఖర్చుచేసి పరీక్షలు రాస్తే పేపర్ లీకేజీ జరగడంతో విద్యార్థులు ఆవేదనకు గురవుతున్నారన్నారు. ఎపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ నేడు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు దాసరి ప్రకాశ్, రుద్రగోని మధు, దోనూరి శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సందీప్, వరుణ్ పాల్గొన్నారు.

ఉచితవైద్య శిబిరం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూర్ జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు చికిత్సలు నిర్వహించారు. కంటి అద్దాలు అవసరమైన వారికి అనంతరెడ్డి సొంత నిధులతో అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సీఎన్.రెడ్డి, సుక్క ముత్యాలు, భిక్షపతి, బాలరాజు, కొప్పుల మధు, డాక్టర్ శ్రీనివాసులు, వైద్యసిబ్బంది, బుర్రనర్సింహ, సాయి, రత్నతేజ తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాలలో మౌలికవసతులు కల్పించాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు**

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు డిమాండ్ చేశారు.బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. విద్యార్థుల పట్ల పర్యవేక్షణ నిర్వహించని ఎస్ఓను సస్పెండ్ చేయాలన్నారు. హాస్టల్‌లో 110 మంది విద్యార్థులు ఉంటే 10 కిలోల చికెన్ సరిపెట్టడం సరికాదని విమర్శించారు.అదేవిధంగా హాస్టల్‌లో కరెంటు సమస్యలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు.విద్యార్థులకు ఏదైనా అనారోగ్య పరిస్థితి ఎదురైతే అక్కడ పట్టించుకునేందుకు వార్డెన్ లేక అవస్థలు



పడుతున్న పరిస్థితి ఎదురవుతుందన్నారు. వెంటనే హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టును భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా హాస్టల్‌లోకి పాములు, తేళ్లు రావడంతో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారన్నారు.విద్యార్థులకు నాణ్యమైన పాలు అందించకుండా హాస్టల్లోకి కల్తీ ప్యాకెట్ పాలను తీసుకొచ్చి పబ్బం గడుపుతున్న పరిస్థితి ఉందన్నారు.వాష్‌రూమ్‌కు డోర్లు లేవన్నారు.వెంటనే డీఈఓ స్పందించి హాస్టల్ సందర్శించి విద్యార్థినుల సమస్యలను నేరుగా తెలుసుకోవాలని కోరారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్, నాయకులు ఏసోఫ్,వినయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ ముందుంటుందని ఆటో, ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందారపు వెంకటేశం తెలిపారు.బుధవారం స్వర్ణగిరి దేవాలయం వద్ద స్వర్ణగిరి ఆటో



డ్రైవర్ యూనియన్ ,రేణుక ఎల్లమ్మ తల్లి ఆటోడ్రైవర్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం)ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన జెండాను బి వెంకటేశం ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ స్వర్ణగిరి దేవాలయం ఏర్పాటు చేసిన తర్వాత భక్తుల రాకపోకలు అధికంగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. స్వర్ణగిరి దేవాలయం నుండి బొమ్మయిపల్లి అండర్‌పాస్ వరకు, రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నుండి భువనగిరి చెరువుకట్ట వరకు ఉన్న సర్వీస్ రోడ్‌ను వెడల్పు చేసి డివైడర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, క్యాబ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి తిరుమలేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్ (రాణా), సామలభాస్కర్, జిల్లా కమిటీసభ్యులు దాసరి లక్ష్మయ్య, స్వర్ణగిరి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గొర్లలక్ష్మణ్, అధ్యక్షులు తారాలఉపేందర్, ఉపాధ్యక్షులు గోపరాజు గణేష్, బింగిసురేష్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 30 ఆవిర్భావ దినోత్సవాని ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి ఇటుకల దేవేందర్ బుధవారం తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం జులై 7 1994 లో ఈదు మూడి గ్రామం నుండి మొదలైన మాదిగ దండోరా ఉద్యమం జులై 7 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. మాదిగ దండోరా ఉద్యమంలో అనేక మంది జాతి ఉద్యమం కోసం అమరులయ్యారని తెలిపారు. మాదిగ దండోరా ఉద్యమస్ఫూర్తితో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేయాలని తెలిపారు.

చేనేత సహకార సంఘాల వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

చేనేత సహకార సంఘాలలో నిలువ ఉన్న వస్త్రాలను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రాములు కోరారు.బుధవారం మండలకేంద్రంలో చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. త్రిఫ్ట్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని, సహకారసంఘాల్లో ఎన్నికలు నిర్వహించి, క్యాష్ కెట్ రద్దుచేసి సహకార సంఘాలను ఆదుకోవాలని, జియోటాకింగ్ ఉన్న ప్రతి కార్మికునికి వర్క్ షెడ్డు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సుల్తాన్ పురుషోత్తం, మండల కార్యవర్గ సభ్యులు గర్దాసు లింగయ్య వంగరి బుచ్చిరాములు, సుల్తాన్ కృష్ణమూర్తి, సుల్తాన్ శ్రీనివాస్, ఎలగందుల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

దోబీఘాట్ ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో మండల పరిషత్ రూ.2 లక్ష రూపాయల నిధులతో గ్రామంలోని రజకులకు దోబీఘాట్ ను మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్‌రెడ్డి,జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ బుధవారం ప్రారంభించారు.గ్రామంలోని రజకులకు వృత్తిపరంగా వారికి



సకల సదుపాయాలతో బోరు మోటర్ అందుకు సంబంధించిన నీరు నిలువ చేసుకోవడానికి పెద్ద హౌస్ నిర్మించారు.దీంతో గ్రామ రజక సంఘ సభ్యులు పెద్దఎత్తున పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బ్రాహ్మణి,గ్రామ మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య,మాజీ ఉపసర్పంచ్ పాలమాకుల యాదయ్య, కాంగ్రెస్ మండల నాయకులు ఇంద్రసేనారెడ్డి ,గ్రామ రజక సంఘం అధ్యక్షులు పాలమాకుల నర్సింగ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాలమాకు నర్సింహ, గంగాపురం నగేశ్, సీపీఐ(ఎం) గ్రామ శాఖ సహాయ కార్యదర్శి యనమల సంజీవ,బుట్టి కృష్ణ,నిమ్మలనర్సింహ, భావండ్లపల్లి స్వామి, గ్రామ పెద్దలు పాలమాకుల పెంటయ్య, పాలమాకుల జంగయ్య, పాలమాకుల శంకర్ పాల్గొన్నారు.

పట్టణ ప్రజల సంక్షేమమే మున్సిపాలిటీ ధ్యేయం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలతో డ్రైనేజీలలో స్ప్రే కొట్టే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు . బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో 18 కొత్త స్ప్రే మిషన్లను కొనుగోలు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే కాలమంతా వర్షాకాలంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పట్టణంలో ఉన్న 35 వార్డులలో రోజువారీగా పిచికారీ చేసేటట్లు కార్యక్రమాలను రూపొందించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి,శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, మున్సిపల్ జవాన్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చింతకింది వాసుదేవకు ఘన నివాళి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టు చింతకింది వెంకటేష్ తండ్రి చేనేత కార్మికుడు చింతకింది వాసుదేవుకు ప్రథమవర్ధంతిని పురస్కరించుకొని ఆలేరు మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నీలం పద్మా వెంకటస్వామి, ఎంఏ



ఎజాజ్, కే వెంకటేశ్వరరాజు, కానుగు బాలరాజు, తుంగకుమార్, గాజుల దశరథ,మేకల నరేష్,కర్రె అజయ్ ,అంగడి ఆంజనేయులు,చింతకింది వెంకటేష్, రచ్చ కిష్టయ్య,కొడారి వెంకటేష్,మురారి,ఎండి.గౌస్,బలరాం,భూచక్రం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

మండలంలోని కాపురాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ సేవలు అందించి పదోన్నతుల, బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం వీడ్కోలు చెబుతూ పూలమాల, శాలువా, మెమొంటోలతో ఘనంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు.ఈసందర్భంగా ఏఎంసీ చైర్మెన్ కొంగరి రేణుక మాట్లాడుతూ ఉపాధ్యాయులతో కలిసి,ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న, పాఠశాలఅభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రత్నమాల, పంచాయతీ కార్యదర్శి సహెష్, ఉపాధ్యాయులు శ్రీహరి, జయశ్రీ,గౌస్‌పాషా,సురేష్‌రెడ్డి,మురళి,వెంకన్న, సులేమాన్, సిద్ధి శ్రీను, ఎల్లయ్య హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వృత్తికళాకారుల సమస్యలు పరిష్కరించాలి

- **ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్**

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామీణ వృత్తి కళాకారులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారు గోవర్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కళనే వృత్తిగా నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గ్రామీణ వృత్తి కళాకారులను గుర్తించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. అనాదిగా గ్రామీణ కళలను కాపాడుతూ ప్రజలను చేతన్యం చేస్తున్న గ్రామీణ కళాకారుల పట్ల వివక్షత తగదన్నారు. కళాకారులను గుర్తించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రజానాట్యండలి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష,కార్యదర్శులు గంటెపాక శ్రీకృష్ణ, నకిరేకంటి సురేష్, సీనియర్ నాయకులు పండుగ రాజమల్లు, గడ్డం శ్రీను, తుర్కపల్లి నరేష్, మేడి పృథ్వీ కానుకుంట్ల ఉప్పలయ్య, వల్లమల్ల నరేష్, మేకల మహేష్, బింపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రాజపేట

యాదాద్రి భువనగిరి వ్యవసాయ శాఖ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం భారతీయ వరి పరిశోధన సంస్థ రాజేంద్ర నగర్ హైదరాబాదు సహకారం తో రాజపేట మండలం కుర్రారంలో నేరుగా విత్తే వరిపద్ధతిలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ పద్మావతి, తెగుళ్ళ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ లతా లక్ష్మి, సస్య శాస్త్ర విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి పాల్గొని ట్రోకోడెర్మతో విత్తన శుద్ధి, కలుపు యాజమాన్యం, పురుగులు, తెగుళ్ళ యాజమాన్యపద్ధతుల గురించి అవగాహన కల్పించారు.భారతీయ వరి పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన వరిలో సమగ్ర సస్యరక్షణ అనే మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఏ



విధంగా వాడాలో రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు ఆవశ్యకత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాధవి, వ్యవసాయ విస్తరణ అధికారి అంజయ్య, 40గ్రామ రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జులై 04, 2024 | www.navatelangana.com

నేడు వార్డుల్లో ప్రజావాణి కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

మున్సిపాలిటీలో ప్రతి గురువారం వార్డుల వారిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్టు మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి పేర్కొన్నారు.మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం గురువారం ఉదయం



ఉదయం లి9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలలి వరకు అన్ని వార్డుల్లోనూ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నా

● మున్సిపల్ చైర్మెన్‌వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సి పాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తున్నానని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో చౌటుప్పల్ పట్టణం ఒక హబ్‌గా మారబోతుందన్నారు. భవిష్యత్తు తరాలకు 50 ఏళ్ల వరకు ఉండేలా చక్కదిద్దుతూ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మంత్రి వెంకట్‌రెడ్డి సహకారంతో పట్టణంలో 2.5 కిలోమీటర్ల ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతున్నట్టు తెలిపారు. చౌటుప్పల్‌లోని చిన్నకొండూరు రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలని కోరారు.

బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలి

● రేపు కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సింగరేణి బొగ్గు గనుల వేలం పాటను, నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 5న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి బొగ్గు బ్లాకులు నేరుగా సింగరేణికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4 బొగ్గు గనులను ప్రయివేటీకరణ చేశారని, మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకులను బీజేపీ ప్రభుత్వం వేలంవేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వల్ల 23 లక్షల విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే పరీక్షను రద్దుచేసి తిరిగి పరీక్షను పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, దండ వెంకటరెడ్డి, చిన్నపంగా నరసయ్య, సిపిఐఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసుసాయికుమార్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కునుకుంట్ల సైదులు, సిపిఐ ఎంఎల్ మాసులైన్ జిల్లా నాయకులు పెడమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణ

● జిల్లా సహకార ఆడిట్ ధికారి, గోలి శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని జిల్లా జిల్లా సహకార అడిట్ అధికారి,డిప్యూటీ రిజిస్టర్ గోలి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతులకు ప్రత్యేక మహాజన సభ సమావేశం లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి రైతు భరోసాకు సంబంధించి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు తమకు రుణమాఫీ కావడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు రుణాల కోసం వెళితే పాతవి కట్టే వరకు కొత్తవి ఇచ్చేది లేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారని, రుణం తీసుకున్న ప్రతీ ఒక్కరు చెల్లిస్తేనే మిగితా రైతులుకు ఇస్తామని అంటున్నట్లు చెపుతున్నారని అధికారుల ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు మాట్లాడుతూ10 ఎకరాల వరకు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. మెజార్టీ రైతులు మాత్రం 10 ఎకరాల లోపు వరకు భూమి ఉన్నవారికి మాత్రమే రైతుభరోసా సాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ ధీరావత్ థావు వ్య,ఏఓ సందీప్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పబ్బు యాదగిరి,సీఈఓ వదిరెడ్డి వెంకట్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు అంజనేయులు, రాము, మధుకర్, సీతార, తనూజ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మునుగోడు



అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అండగా ఉండాలని లక్ష్యంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల తోపాటు తమ సొంత ఆర్థిక సాయంతో ఎంతోమంది పేద ప్రజలకు ప్రాణాలు పోసిన గొప్ప నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి , మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న , యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి , మాజీ కాప్షన్ నెంబర్ ఎండి అన్వర్ , మర్నేని గ్రేగోరి , కూరపాటి సాగర్ ,మక్కేన సాగర్ , గడగోటి మైకల్ ఈద పవన్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన శ్రీనివాసరావు

● డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

బడుగు,బలహీన వర్గాలకు ఆనాడు చకిలం శ్రీనివాసరావు అండగా ఉండి పెద్దదిక్కుగా నిలిచాడని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. నల్లగొండ మాజీ,ఎంపీ చకిలం శ్రీనివాసరావు 28వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ పట్టణంలో నిర్వహించారు.రామగిరిలోని శ్రీనివాసరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందున జిల్లాలో నూతనంగా నిర్మించే పార్టీ కార్యాలయానికి శ్రీనివాస్ రావు భవన్ గా నామకరణం చేస్తామని తెలిపారు.ఈ విషయాన్ని మంత్రులు,



ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చకిలం శ్రీనివాసరావు కుమారుడు చకిలం అనిల్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, అల్లి సుభాష్ యాదవ్, జూలకంటి సైదిరెడ్డి, పోలె జయకుమార్, గాలి నాగరాజు, గాలి రవి పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరపాలి

● కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట



ఆత్మకూర్(ఎస్) మండలంలోని ఎస్సి హాస్టల్ లో విద్యార్థి అనుమానస్పద మృతి పై సమగ్ర విచారణ జరిపి, ఆ విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంవీఎన్ భవన్లో జరిగిన కేవీపీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. హాస్టల్లలో వార్డెన్‌ల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు హాస్టల్లోని సందర్శించి వార్డెన్‌ల పనితీరుపై పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మరి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు నందిగామ సైదులు, పిండిగా నాగమణి, సుధాకర్ ,దుర్గారావు, వీరబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చివ్వెంల: ఎస్సీ వసతి గృహంలో మృతిచెందిన 7వ తరగతి విద్యార్థి శ్యామ్ కుటుంబానికి రూ.50 లక్షలు ప్రకటించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంతుల మధు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం మధు విలేకరులతో మాట్లాడారు. విద్యార్థి శ్యామ్ మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాషిపంగు సునీల్, దారావత్ వెంకటేష్ నాయక్, సంతోష్ రెడ్డి, చెరుకు నగేష్, మధుసూదన్, మహేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎడవల్లి భిక్షమయ్య చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని ఎస్ఎఫ్ గార్డెన్‌లో ఎడవల్లి సైదులు తండ్రి ఎడవల్లి భిక్షమయ్య దశదినకర్మ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలి

● డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ అమలు చేసి,జాబ్ క్యాలెండర్ ప్రకటించాలనీ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బాధలపురంలో యువజన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తామని, జాబ్ క్యాలెండర్ నీ ప్రకటిస్తానని హామీ ఇచ్చిందని,కానీ అమలు చేయడం లేదని అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి స్పందించి రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ అమలు చేసి,జాబ్ క్యాలెండర్ ప్రకటించాలనీ ఆయన డిమాండ్ చేశాడు. విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు,వ్యసనాలకు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు విద్యార్థులు,యువత ఎదు ర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించ డానికి పోరా డటానికి ముందు ండాలని బయపడొద్దని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేంద్ర ప్రసాద్, కుమార్, శ్రీను, రవి,, వినోద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



పోరుబాట

పేదల ఆస్పత్రిపై సర్వత్రా నిర్లక్ష్యం తగదు

● రామన్నపేట ప్రభుత్వాస్పత్రిని వంద పడకల హాస్పిటల్ గా మార్చాలి

● వెంటనే ఖాళీ డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

పేదల ఆస్పత్రిపై ప్రభుత్వ పాలకులు, అధికారులు సర్వత్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విమర్శించారు.బుధవారం స్థానిక సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం)పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ మండల నాయకత్వంతో కలసి ఆస్పత్రిని పరిశీలించారు. గత ప్రభుత్వం నూతన భవన నిర్మాణ పనులకు వేసిన శిలాఫలకంకు నల్ల గుడ్డ కప్పి నిరసన తెలియజేశారు. రోగులను అడిగి తమ సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట ప్రభుత్వాస్పత్రిని ఆసుపత్రిని వంద పడకల హాస్పిటల్‌కు నూతన



బీబీనగర్‌లో..

భవనానికి నిధులు మంజూరు చేసి తక్షణం ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాలూకా కేంద్రంగా ఆరు మండలాల ప్రజలకు వైద్య సేవలందించిన ప్రభుత్వాస్పత్రి నేడు సమస్యలకు నిలయంగా మారిందన్నారు. పెచ్చులూడుతూ శిధిలావస్థకు చేరిన భవనం ప్రమాదపు అంచుల్లో ఉందన్నారు. 23 డాక్టర్ పోస్టులు ఉండాల్సి ఉండగా కేవలం ముగ్గురు మాత్రమే రెగ్యులర్ డాక్టర్లు ఉన్నారన్నారు.ప్రతిరోజూ 400 మంది పైచిలుకు అవుట్ పేషెంట్లు వస్తున్నారన్నారు.కనీస వైద్యం అందక దూర ప్రాంతాలకు వెళ్తూ ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రమాదాలు జరిగి అత్యవసరంగా వచ్చిన వారిని జిల్లా కేంద్రానికి, ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేస్తుండటంతో మధ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గర్భిణులకు ఒకరే గైనకాలజిస్టు ఉండడంతో రోజుకు వంద మంది వస్తూ సరైన వైద్యం అందక ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.గర్భిణుల పట్ల గైనకాలజిస్టు చికాగుపడుతూ అసభ్యంగా ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరించడంలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ల నర్సింహాచారి, పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, బోయినిఆనంద్, బల్గూరి అంజయ్య, మీర్‌ఖాజాఅలీ, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ళ లక్ష్మమ్మనర్సింహ, మండల నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్, అంబటి రవీందర్‌రెడ్డి, భావండ్లపల్లి సత్యం, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు ఏనేగుట్టను వ్యవసాయ కొనుగోలుకేంద్రంగా మార్చాలి



రామన్నపేటలో...

వలిగొండరూరల్ : సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా బుధవారం ప్రొద్దుటూరు గ్రామంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఏనేగుట్టను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. ఏనేగుట్టపై ఉన్న రాళ్లను తొలగించి చదును చేసి రైతుల సౌకర్యార్థం వ్యవసాయ కొనుగోలుకేంద్రంగా మార్చాలని దీనిపై ప్రభుత్వం, స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు.పొద్దుటూరు గ్రామ రైతులకు వ్యవసాయ మార్కెట్ స్థలం లేకపోవడంతో అక్కడనుండి ఏదుళ్ళగూడెం స్టేజి వద్ద ఉన్న ప్రయివేట్‌భూమిని లీజుకు తీసుకొని మార్కెట్‌ను కొనసాగిస్తున్నారని తెలిపారు.ప్రొద్దుటూరు నుండి ఏదుళ్ళగూడెం స్టేజి వరకు ధాన్యాన్ని తరలించడానికి రైతులపై అదనపు భారం పడుతుందని ట్రాక్టర్ల కిరాయిలు భారంగా మారి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.గోకారం,వర్కట్‌పల్లి గ్రామాల నుండి సుమారుమూడు, నాలుగు కిలోమీటర్ల దూరం ధాన్యాన్ని తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం వెంటనే గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఏనేగుట్టను చదును చేసి మార్కెట్‌గా మార్చాలని కోరారు. అదేవిధంగా పొద్దుటూరు గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో వలిగొండకు, భువనగిరికి వెళ్లే విద్యార్థులు,ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఏలే కృష్ణ, సీపీఐ(ఎం) గ్రామ శాఖ సహాయ కార్యదర్శి పెద్దబోయిన నర్సింహ, నాయకులు గొలనుకొండోజు స్వామి, బొడ్డుశంకర్,బాలనర్సింహ, పెద్దబోయిన బీమరాజు,మల్లేశం, తదితరులు



చౌటుప్పల్‌లో...

పాల్గొన్నారు.

పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలలో మౌలిక వసతులు కల్పించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో ఇళ్లు లేని పేదలకు ఆనాడు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన కాడ మౌలిక వసతులైన రోడ్లు, డ్రయినేజీ, విద్యుత్, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం కల్పించి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఒక్కొక్కరికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహడిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం బస్వాపురం గ్రామంలో వార్డులను సందర్శించిన అనంతరం 2004 సంవత్సరంలో గ్రామంలోని ఇళ్లు లేని 80 మంది పేదలకు ఇంటిస్థలాలకు ఇచ్చిన భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో అప్పుడున్న ప్రభుత్వం సర్వే నెంబరు 88 నుండి 96 వరకు మూడెకరాల భూమిని కొనుగోలు చేసి 80 మందికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి పంపిణీ చేసిందన్నారు.ఆ స్థలంలో మౌలిక వసతులు లేకపోవడంతో ఎల్లిఎల్లని పరిస్థితులలో ఇళ్ల నిర్మాణం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నేడు ఆ 80 మంది కుటుంబాలు ఒక్కో ఇంట్లో ఇద్దరు ముగ్గురు కాపురం చేస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ, మండల స్థాయి అధికారులు బాధ్యత తీసుకొని ఆ ఖాళీ స్థలాలలో మౌలికవసతులను కల్పించి ప్రభుత్వం నుండి ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలిచ్చి ఇళ్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ



భువనగిరిలో...

సభ్యులు అన్నంపట్ల కృష్ణ, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, సీపీఐ(ఎం) నాయకులు మధ్యపురం బాల్ నర్సింహ, ఎంఏ.రెహమాన్, లబ్దిదారులు అన్నంబాలమణి , అన్నంపట్ల లక్ష్మి, అన్నంపట్లజంగమ్మ, అన్నంపట్ల జయమ్మ, అన్నంపట్ల యాదమ్మ, గాండ్ల నర్సింహ, మచ్చ శ్రీను, మల్యాల సత్తయ్య, రాసాల గంగరాజు, ఉడుత సాగర్, కడారి నర్సింహ, మచ్చ భాస్కర్, మచ్చ భిక్షపతి, మచ్చ భూపాల్ పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ఇందిరమ్మ కాలనీ

భువనగిరిఅర్బన్: భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్ గల ఇందిరమ్మకాలనీలో అభివృద్ధి నోచుకోని కాలనీగా ఉన్నది పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మకాలనీని సందర్శించా మన్నారు.సుమారు 15 ఏండ్ల కింద ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇప్పటివరకు డ్రయినేజీ, నీళ్ల వసతి, సరైనస్తంభాలు, వీధిలైట్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు.డ్రయినేజీ వ్యవస్థ లేకపోవడంతో సీజనల్ వ్యాధితో చాలామంది అనేక వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు.నీటిసమస్యను ఇందిరమ్మ కాలనీవాసులను వెంటాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, వల్లాస్ అంజయ్య, చింతలశివ, ఈర్లరాహుల్, అప్పల రాములు పల్లెపాటి జయమ్మ,బాలమణి, మచ్చ నర్సింహ, నిసార్ పాల్గొన్నారు.

లెప్రసీకాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

బీబీనగర్ : బీబీనగర్ పట్టణ కేంద్రానికి సమీపానగల లెప్రసీ కాలనీలో మౌలికవసతులు కల్పించాలని, అలాగే కాలనీలో 15 ఏండ్ల నుండి అంతర్గతసీసీరోడ్లు, డ్రయినేజీ, వీధిలైట్లు, స్తంభాలు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నదని, కావున ప్రభుత్వం వెంటనే తదితర సమస్యలను



భువనగిరిలో...

పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లెప్రసీకాలనీని పరిశీలించారు.ఈసందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు.కాలనీలోని కుటుంబాలు చిమ్మచీకట్లో జీవిస్తున్న సమయంలో విషసర్పాల వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.కాలనీ కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు అందించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీసెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.ప్రైమరీస్కూల్‌గానీ హైస్కూల్ చదువుకోవడానికి వెళ్లాలంటే కాలనీ నుండి స్కూల్ వరకు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల మాజీ కార్యదర్శి బండారు శ్రీరాములు, నాయకులు చెంచలసురేందర్, కిషన్‌కుమార్,ఎల్లమ్మ, సీతమ్మ,రాజేశ్వరి,రజిత, ప్రవీణ్, చంద్రకళ పాల్గొన్నారు.

లింగోజిగూడెంలోని సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ(ఎం)

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం 3వ వార్డులోని సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా డిమాండ్‌చేశారు. బుధవారం ఆ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనం కోసం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని జనరల్ స్మశానవాటికకు స్నానాలు చేయడానికి నీటి సౌకర్యం లేదన్నారు. గదుల నిర్మాణం లేకపోవడంతో స్నానాలు చేయడానికి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శివాలయం నుండి స్మశానవాటిక వరకు రోడ్డు నిర్మాణం చేయాలన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్నా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న మురుగుకాల్వను శుభ్రం చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి ఎర్ర ఊషయ్య, నాయకులు ఎం.యుగంధర్‌రెడ్డి, బండారు చంద్రారెడ్డి, పెద్దగోని ముత్యాలు, తొర్పునూరి సత్తయ్య మురళి, పోలేపల్లి లచ్చయ్య, చెన్నగోని రమేశ్, దర్శనం చంద్రయ్య, కుమార్ పాల్గొన్నారు.



వలిగొండలో...

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జూలై 04, 2024 | www.navatelangana.com

ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉంది



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను, ప్రజలకు అందేలా చేస్తూ, ప్రజలకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి జీడి బిక్షం అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో భాగంగా ఎంపీపీ జెడ్పిటిసి వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న ఎంపీపీ రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి జీడి భిక్షం, వైస్ ఎంపీపీ రామస్వామి శ్రీనివాస నాయుడు, ఎంపీటీసీలను, అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

11 ఏళ్ల బాలుడు అదృశ్యం



నవతెలంగాణ-చివ్వెంల

పాఠశాలకు వెళ్లి 11ఏండ్ల బాలుడు తప్పిపోయిన ఘటన మండల పరిధిలోని కుడకుడలో బుధవారం చోటుచేసుకుంది. చివ్వేంల మండల ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల.. ప్రకారం నల్లగొండ జిల్లా పానగల్‌కు చెందిన కొడిదల సైదయ్య కుమారుడు మహేష్(11) కుడకుడ ఎస్సీ వసతి గృహంలో ఉంటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుడకుడలో 6వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 2న మంగళవారం ఉదయం 11 గంటల సమయములో ఇంటర్వెల్‌లో తన తాతకు ఫోన్ చేసి నేను హస్టల్‌లో ఉండను అని ఫోన్ చేసి చెప్పి ఎవ్వరికి చెప్పకుండా స్కూల్ నుండి వెళ్లిపోయాడని అన్నారు. అప్పటినుంచి ఇంటికి వెళ్ళలేదని ఎవ్వరికీ చెప్పకుండ వెళ్లిపోయాడని ఎక్కడ ఉన్నాడో తెలియదని మహేష్ తల్లి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని అన్నారు.

సమస్యల వలయంలో బాలభవన్

- బాల విహార్ ఉపాధ్యాయులు విధులకు డుమ్మా..
- సంతకాలకే పరిమితమవుతున్న ఉపాధ్యాయులు
- స్టోర్ రూమ్‌కే పరిమితమైన పరికరాలు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని బాల భవన్ విద్యార్థులకు డాన్స్, పెయింటింగ్, సంగీతం లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పించడంలో రాష్ట్రస్థాయిలో ప్రదర్శనలు ఇవ్వడంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ అనేకమంది ప్రముఖుల ప్రశంసలు పొందింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనూ ఇప్పటి నల్గొండ జిల్లాలోనూ సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పేందుకు బాల భవన్ ఒకటే జిల్లా స్థాయిలో ఉండగా దీనికి డ్రాయింగ్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి వ్యవహరిస్తారు. అధికారులు నిర్వహణ కొరవడంతో ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు అవుతుండడంతో కొన్నేండ్లుగా ఇక్కడ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలలో ఎటువంటి శిక్షణ ఇవ్వడం లేదు.

బాలభవన్ లో 2020సంవత్సరం నుండి విద్యార్థులకు ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాలకు ఇతర పాఠశాలల నుండి విద్యార్థులు చేపట్టే కార్యక్రమాలను తాము చెప్పిన విద్యార్థులే అని తప్పుడు లెక్కలు చూపుతూ ఉపాధ్యాయులు తమ పబ్బం గడుపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు అవుతూ నెలలో ఒక్కసారి వచ్చి నెలలోని అన్ని రోజులకు సంతకాలు చేస్తూ లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. బాల భవన్‌కు సంబంధించి విధుల నిర్వహణలో మొత్తం ఆరుగురు ఉపాధ్యాయులు, ఒక అటెండర్, ఒక ఆయా మొత్తం 8మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక ఆయా పోస్ట్ ఖాళీ గా ఉంది. ప్రస్తుతానికి 5గురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అందులో నలుగురు ఉపాధ్యాయులు, ఒక అటెండర్ ఉన్నారు. అందులో ముగ్గురు ఉపాధ్యాయులు, ఒకరు పర్యవేక్షకులు ఉన్నారు .ఒక డ్రాయింగ్ మాస్టర్, అటెండర్ తప్ప మిగతా సిబ్బంది తమ విధులకు హాజరు కాకుండా డుమ్మా కొడుతూ సంతకాలకే పరిమితమవుతూ



లక్షల్లో జీతభత్యాలు పొందుతున్నారని స్థానికుల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో బాల భవన్ కు విద్యార్థులు క్యూ కట్టేవారు కానీ ఇప్పటి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారిందని స్థానికుల ఆరోపణ. ఉపాధ్యాయులు డుమ్మాతో పాటు సరైన గైడ్ లేక విద్యార్థులు బాలభవన్ కు రావడమే మానేశారు. టైలరింగ్ సంబంధించి కుట్టుమిషన్లు,కార్యాలయానికి సంభందించి కంప్యూటర్లు,సాంస్కృతిక కార్యక్రమాలకు సంభందించి వివిధ పరికరాలు నిరుపయోగంగా మారాయి. బాల భవన్ పై అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ఈ విధంగా ఉపాధ్యాయులు వారికి నచ్చినట్టుగా విధులు హాజరు కావడం లేదని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించి విధులకు హాజరు కాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సమస్యలను సాకుగా చూపుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులు విధులకు హాజరు కావడం లేదని తెలియడంతో తమ సమస్యలను కారణంగా చూపుతున్నారు, గదులు సరిగా లేవని, మంచినీటి వసతి లేదని ,మూత్రశాలలు సరిగా లేవని, బాలవిహార్ ను డ్యాంకు రక్షణగా వచ్చిన సిఆర్పిఎఫ్ పోలీసులకు వసతిగా ఇవ్వటాన్ని సాకుగా చూపిస్తున్నారు, బాల భవన్ నృత్యశాలను కూడా సిఆర్పిఎఫ్ బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయని, వీరి ఉండటంవల్ల వచ్చే కొద్ది మంది చిన్న పిల్లలు కూడా భయపడి రావట్లేదని ఉపాధ్యాయులు తెలియజేశారు.

జిల్లాసాయి కార్యక్రమాలకే సమయం సరిపోతుంది : బాల భవన్ పర్యవేక్షకులు బక్కయ్య

బాల భవన్‌లో ఉపాధ్యాయులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఆరోగ్యపరమైన సమస్యల వల్లఒక ఉపాధ్యాయుడు రాకపోవడం మరో ఉపాధ్యాయులు డిప్టేషన్ పై వెళ్లడం నాకు జిల్లా స్థాయిలోని అధికారుల కార్యక్రమాలు చూడడానికే సమయం సరిపోతుంది. గత 2020 సంవత్సరం నుండి ఇక్కడ ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు మేము చేయడం లేదు. పూర్తిగా జిల్లా స్థాయిలోనే చేపడుతున్నాం. ఉన్నతఅధికారులకు ఇక్కడ సమస్యలు తెలియజేస్తాం. భవన్ ను కొనసాగించేలా చర్యలు తీసుకుంటాం.

ఇక్కడ అన్ని సమస్యలే...బాల భవన్ డ్యాన్స్ మాస్టర్ వెంకటేశ్వర్లు

నేను డ్యూటీకి సపరేట్ వెహికల్ తీసుకుని వస్తున్నాను సాగర్ కి ప్రతిరోజు నాకు ఇక్కడ బాత్రూం సమస్యతో పాటు, మంచినీటి సమస్య ఉంది మీ ఇష్టం మీరు ఏం రాసుకుంటారో రాసుకోండి మాకు ఒరిగేది ఏమి లేదు మీరు వార్త రాస్తే మాకు మంచిది అంటూ బదులివ్వడం జరిగింది.

బాల భవన్ ను కొనసాగించాలి:

ఏఐబిఎస్ సాగర్ పట్టణ అధ్యక్షులు మోహన్ నాయక్



నందికొండ హిల్ కాలనిలోని బాల భవన్ గతంలో ఎంతోమంది విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాలకు నేర్పించ డంలో పాటు కుట్ల అల్లికలలో శిక్షణ ఇచ్చేవారు.ఇప్పుడు బాలభవన్లో ఆ పరిస్థితి కనిపించడం లేదు. అధికారులు చొరవతీసుకొని బాల భవన్ కు పూర్వ వైభవం తీసుకురావాలని కోరుతున్నాం.

రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

నవతెలంగాణ-గరిడేపల్లి



రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హుజూర్నగర్ ఏడీఏ సంధ్యారాణి తెలిపారు. బుధవారం మండలంలోని పొనుగోడు, రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎక్కువ మంది రైతులు 10 ఎకరాల లోపు వారికి రైతు భరోసా అమలు చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, ఎంపీటీసీ బాల్దూరి సందీప్, మండల వ్యవసాయాధికారి ప్రీతంకుమార్, స్వర్ణ, సీఈ వో గోపి, ఏఈవో గోపి పాల్గొన్నారు.

కోదాడ రూరల్: రైతు భరోసా పథకం పట్ల రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి ఎస్ పద్మ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని యర్రవరం, కాపుగల్లు, కోదాడ పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయాలలో చైర్మన్‌లు నలజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రైతులతో వేరువేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎర్రవరం పిఎసిఎస్ లో లాకర్లను పరిశీలించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, డైరెక్టర్లు, రైతులు, సీఈఓలు హుస్సేన్, పాల్గొన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలకు నేడు సన్మానం

నవతెలంగాణ-చింతలపాలెం

మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో నేడు జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం చేయడం జరుగుతుందని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ జగదీష్ ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, మండల ప్రాదేశిక, నియోజకవర్గ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు పదవీకాలం ముగిసినందున నేడుఉదయం 11గంటలకు సన్మానకార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులు చదువులో రాణించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు చదువులో రాణించాలని బిఖ్యాతండ మాజీ సర్పంచ్ బానోతు అంబేద్కర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బిఖ్యాతండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు సైదారావు, కృష్ణ, సైదా నాయక్, శివరామకృష్ణ, మనోహర్, రిచర్డ్,పాఠశాల చైర్మన్ సుజాత, విఒఎ మంజుల పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-పాలకీడు



పదవీకాలం ముగిసిన ఎంపీపీ, వైస్ఎంపీపీ, సహచర ఎంపీటీసీలకు మండల ఎంపీడీవో అధ్యక్షతన మండల కేంద్రంలో ఘనంగా వీడ్కోలు పలికారు. అధికారులు, స్థానిక నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గోపాల్ అధ్యక్షతన ఐదు సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిని, సహచర ఎంపీటీసీలు ఉదహరించారు. నూతనంగా ఏర్పడిన పాలకీడు మండలానికి మొదటి ఎంపీపీగా అవకాశం కల్పించిన ప్రజలకు, మంత్రి ఉత్తమకుమార్ రెడ్డికి రుణపడి ఉంటానని ఎంపీపీ గోపాల్ నాయక్ భావోద్వేగానికి లోనయ్యారు. సమావేశంలో స్థానిక ఎమ్మార్వో శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మి, జడ్పిటిసి బుజ్జి మోతిలాల్, ఎంఈఓ శత్రు నాయక్, సీనియర్ నాయకుడు సుబ్బారావులు మాట్లాడారు. 2016 నుండి ఇప్పటివరకు ఈ పాలకవర్గం సమన్వయంతో ప్రభుత్వాల నుండి 250 కోట్లు మంజూరు చేయించినట్లు జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు స్థానిక నాయకులు జితేందర్ రెడ్డి, బెల్లంకొండ నరసింహారావు, భాస్కర్ రెడ్డి, తీగల శేశిరెడ్డి, అందే రాజు, రామకృష్ణ, కేత శ్రీనివాస్, రవీంద్ర చారి, రాంబాబు తదితరులు వారిని ఘనంగా సన్మానించారు.

మండల అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించాలి



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

మండల ప్రజా ప్రతినిధులు తమ పదవీకాలం పూర్తి అయ్యింది అనుకోకుండా ప్రజల్లో ఉంటూ ప్రజాసేవ చేస్తూఈ మండల అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని జెఎఎస్ ఫంక్షన్‌హాల్‌లో మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులకు ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మానసభలో ఆయన మాట్లాడారు.ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,జెడ్పీటీసీ కొడితే నరేందర్‌గుప్తా, వైస్ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య, ఎంపీటీసీలు యాస కవితాఇంద్రారెడ్డి, సోలిపురం మల్లారెడ్డి, మరియాల వెంకటేశ్వర్లు, బండ హంసమ్మ, పల్లెర్ల సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్‌లను పూలమాలలు, శాలువా,మెమొంటోలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బునాదిగానికాల్వ నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి నుంచి రూ.380 కోట్లు నిధులు మంజూరు అప్రూవల్ కూడా తీసుకున్నారన్నారు.త్వరగా బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని మోటకొండూర్, ఆత్మకూర్, గుండాల మండలాలకు సాగునీరందిస్తామని హామీ ఇచ్చారు.జనగాం నుండి 16 కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన మిషన్ భగీరథ పైపులను పునరుద్ధరించడానికి కోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు పూర్తిచేసి ఆలేరు, భువనగిరి నియోజకవర్గం ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరందిస్తామన్నారు.మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.మండల ప్రజాప్రతినిధులను వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం,పీఏసీఎస్ చైర్మెన్ జిల్లా శేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సఫియోద్దీన్, ఎంపీడీఓ నిరంజన్‌వలీ, ఎంపీఓ పద్మావతి,ఆర్ఐ మల్లికార్జున్‌రావు, అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్‌గౌడ్, జన్నాయికోడె నగేష్, దొంతరబోయిన నవ్య భాస్కర్, దిగోజు నర్సింహాచారి, బత్తిని ఉప్పలయ్య, పరకాల అంజయ్య, ఎలిమినేటి ఎరేందర్, గట్టు శంకర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి..



ఆలేరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని పల్లెర్ల గ్రామంలో మహిళా భవన, రజక సంఘం భవనానికి, సిద్ధాపురం గ్రామంలో యాదవ సంఘం భవనాలకు జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్, జెడ్పీటీసీ కె.నరేందర్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, వైస్ఎంపీపీ బాషబోయిన పద్మ పాపయ్య, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ తండ నర్సింహ, ఎంపీఓ పద్మావతి,ఏపీఎం ఫకీరయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్,సీసీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభీష్టం మేరకే సంక్షేమ పథకాల అమలు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



ప్రతి మారుమూల పల్లెల్లోనూ అభివృద్ధి పరుగులు తీయిస్తామని, గ్రామాల అభివృద్ధిలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని ఇస్కిల్ల, కక్కిరేణి, ఎన్నారం, పల్లివాడ, దుబ్బాక గ్రామాలలో రూ.35 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీరోడ్లు, డ్రయినేజీ నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ధనము ఎక్కడ దుర్వినియోగం కాకుండా అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రజాభీష్టం మేరకు ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి సేకరించి అమలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల పదవి విరమణ కార్యక్రంలో పాల్గొని ఎంపీపీ,జెడ్పీటీసీ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను ఘనంగా సత్కరించారు. పదిమంది ఎంపీటీసీలు ఎన్ని కష్టాలు వచ్చినా అండగా ఉంటూ వచ్చారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీపీఐ(ఎం) ఎంపీటీసీలు, నాయకత్వం మంచి సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో యాకూబ్‌నాయక్, ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ, జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మెన్‌గంగుల కృష్ణారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పున్న రమేష్, జినుకల ప్రభాకర్, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, మేడి రవిచంద్ర, పూస బాలకిషన్, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి జమీరొద్దీన్, మందడి ప్రభాకర్‌రెడ్డి, రామిణి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి



నవతెలంగాణ-రాజపేట

గ్రామాలభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ గోపగాని బాలమణియాదగిరిగౌడ్ అన్నారు. రాజపేట మండలంలోని ఎంపీపీ, జెడ్పిటిసి, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీఓ దినకర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్, వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు పారుపల్లి సుమలత, బొద్దుల మౌనిక, దాచేపల్లి రాజు, లేగల శ్రీలత, బుడిగ రేణుక, రాపోలు కవిత తిరుపతిరెడ్డి, ఎడ్ల నరేష్ రెడ్డి,మేక రాజిరెడ్డి, ఎర్ర స్వరూప, ముబారక్‌లను ప్రత్యేక జ్ఞాపికలు, శాలువాలు, పూలమాలలతో సత్కరించి ప్రశంసించారు. ఎంపీడీవో నాగవేణి, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, గౌరవ అధ్యక్షులు పెంట రమేష్ లు, చీర మహిపాల్ కూడా ప్రజాప్రతినిధులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్, నమిల కేదారిగౌడ్, రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్, పాముకుంట రంగా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న తీరుకు నిరసనగా నేడు నిర్వహించే భారత్ బంద్ ను జయప్రదం చేయాలని విద్యార్థి యువజన సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ పిలుపునిచ్చింది. బుధవారం జిల్లా కేంద్రం లోని ఎస్ఎఫ్ఐ జిల్లా ఆకారపు నరేష్ అధ్యక్షతన జరిగిన విద్యార్థి యువజన సంఘాల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరు సాగర్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, విజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిరావత్ వీర నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి తరునోజు సాయి తేజ,మాట్లాడుతూ దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని, పేపర్ లీకులు, స్కామ్స్, పరీక్షలు రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారని నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఎర్పాటు చేసిన సిట్ తెల్చిందని అన్నారు.లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూ జిల్లా నాయకులు సోహెల్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు బివి చారి, పిడిఎస్యు జిల్లా నాయకులు, ఎన్ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి బి. ప్రసాద్, ఎన్ ఎస్ యు ఐ నల్గొండ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున, వి జె ఎస్ జిల్లా అధ్యక్షులు పగిళ్ల ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గ్యాదపక సూర్య తేజ, తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిమండలంలో...మెడికల్ ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవతకలను నిరసిస్తూ గురువారం తలపెట్టిన దేశవ్యాప్త బందును జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ తిప్పర్తి మండల నాయకులు గంటేకంపు ఏకలవ్య పిలుపునిచ్చారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో యశ్వంత్ నిశ్వంత్ మధు పి ప్రశాంత్ వేణు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ఈ నెల 4 న జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఎన్ఎస్‌యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని, పేపర్ లీకులు, స్కామ్‌లు , పరీక్షలు రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా పరువు తీశారని నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఎర్పాటు చేసిన సిట్ తెల్చిందన్నారు. రాష్ట్రంలో కూడా నీట్ లీకేజీ వల్ల విద్యార్థులు ర్యాంకులు మారి గందరగోళం ఏర్పడిందని ,అత్యున్నత వైద్య విద్య ను అమ్మకానికి పెట్టారని విమర్శించారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు రవీందర్, మాధవంశీ, అబ్బగోని శివ, సాయి చందు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులు నియంత్రించాలని నేడు చేపట్టే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పతాని శ్రీను, జగన్ బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలని నీట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ



నాయకులు పుట్ట సంపత్, లోకేష్,గోపి,కృష్ణ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా విద్యార్థి యువజన సంఘాలు ఆందోళన చేస్తున్న పార్లమెంట్లో చర్చకు విపక్షాలు పట్టుబడుతున్న ప్రధాని మోదికి చీమకుట్టినట్లుగా లేనందున నేడు జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు దండు రవి కోరారు. బుధవారం నార్కట్ పల్లిలో నిర్వహించిన సమావేశంలో అవును మాట్లాడుతూ నీట్ అక్రమాలకు నిరసనగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని కోరారు.

దేవరకొండ : ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ ,ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నేడు కేజీ టు పీజీ విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ కోరారు. బుధవారం ఆయా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్, ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంపల్లి భాను, బొల్లె అరవింద్, వెంకటేష్, దేవేందర్,ఉదయ్ ,శశ్వంత నవిన్, సిద్ధు,,అరుణ్ ,శివ,బన్ని,జగదీష్,రవి తేజ,రాము పాల్గొన్నారు.

మిర్యాలగూడ : 4 న జరిగే విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ కోరారు. బుధవారం ఆ సంఘం సమావేశం స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 4న భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వదూద్ పాతని శ్రీను ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి సుమాన్ వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ నగేష్ బాబు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

నేడు జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల నాయకులు విష్ణు,సాగర్, రాహుల్, మనీ, శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 4వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టనున్న విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు కట్ట లింగస్వామి , ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ మునుగోడు మండల కార్యదర్శులు చాపల విప్లవ కుమార్ , బండారి శంకర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు . ఈ సమావేశంలో గోపాగోని ఉదయ్ కుమార్ , వంశి , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాలను ఆచరణలోకి తీసుకోవాలి

నవతెలంగాణ -శాలిగౌరారం

రైతు బందు పథకం ప్రభుత్వం పక్కాగా అమలు చేయడానికి రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని శాలిగౌరారం పీఏసీఎస్ చైర్మెన్ తాల్లూరి మురళి అన్నారు.రైతు భరోసా పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ ప్రత్యేక సమావేశం బుధవారం చైర్మెన్ సింగల్ విండో కార్యాలయంలో నిర్వహించారు. .మండలం లోని రైతులు పాల్గొని వారి అభిప్రాయాలను సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏడీఏ రామారావు నాయక్, సీనియర్ ఇన్స్పెక్టర్ శ్యామ్ కుమార్, మండల వ్యవసాయాధికారి సౌమ్య శృతి,సింగల్ విండో వైస్ చైర్మెన్ సీఎం రెడ్డి, సీఈఓ నిమ్మల ఆంజనేయులు, సింగల్ విండో మాజీ చైర్మెన్లు జమ్ము రమేష్, మామిడి సర్వయ్య, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

నూతన రేషన్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ -మునుగోడు

మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామంలో ఇటీవల మంజూరు అయిన దొడ్డి సంతోష కొత్త రేషన్ షాప్ ను బుధవారం తహసీల్దార్ నరేందర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందించే రేషన్ బియ్యం ను గ్రామంలోని ప్రజలకు వచ్చిన వెంటనే పంపిణీ చేసి ప్రజలలో మంచి గుర్తింపును సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో నెలపట్ల నరేష్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నా రెడ్డి ,రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఉడుత సైదులు , జంగిలి నాగరాజు , వనం యాదయ్య , ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్ , బండారు మల్లేశం , సింగం నరసింహ , బొల్లం మహేష్ , కట్టెకుంట్ల నరేష్, మహేష్, నవీన్, వరకాల సైదులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా రిజిస్ట్రేషన్ పొందిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ కట్టా బిక్షం

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో తప్పుడు ధృవపత్రాల ద్వారా విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆక్రమించుకున్న వారిపై ఎమ్మెల్యే కేసు నమోదు చేయించాలని చండూర్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం కోరారు. బుధవారం ఆయన కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ చండూరు మండలం ఇడికూడ పంచాయతీ కార్యదర్శి అంబటి సైదులు, ఇన్చార్జి సబ్ రిజిస్టర్ మహేందర్ రెడ్డి, ఇరువురు కొందరు వ్యక్తుల వద్ద లాలూచీపడి పాత తేదీలలో ప్రభుత్వ ఖాళీ స్థలాలకు ధ్రువపత్రాలు జారీ చేసి రిజిస్ట్రేషన్ చేశారనీ వీరిపై, ప్రభుత్వ ఖాళీ స్థలాలు అక్రమ రిజిస్ట్రేషన్ పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

'స్కూల్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ- చిట్యాలటౌన్



స్పౌస్ సర్టిఫికెట్ ను అక్రమంగా వినియోగించి చిట్యాల మండలం గుండ్రంపల్లి జెడ్పీహెచ్ఎస్ కు వచ్చిన స్కూల్ అసిస్టెంట్ ఏ వెంకట్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఉపాధ్యాయ సంఘాల ఐక్య సంఘటన ఆధ్వర్యంలో నల్లగొండ లోని డీఈవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఎం రాజశేఖర్ రెడ్డి, యడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, పి.వెంకులు, ఖుర్షీద్ మియా, నరసింహ, బత్తిని భాస్కర్ గౌడ్, కొన్నె శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ , బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా బాధ్యులు దుడుకు లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం నాయకులు గంజి రాజేందర్ వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా ,మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు పదెకరాలకు పైబడిన వారందరికీ ఇవ్వాలి

- సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



రైతుబంధు పది ఎకరాలకు పైబడిన వారందరికి ఇవ్వాలని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రైతు వేదికలో పీఏసీఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సాగు యోగ్యమైన భూమికి ఇన్‌కమ్ టాక్స్, జీఎస్‌టీ, రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా వ్యవసాయ పంట సాగు చేసే ప్రతి రైతుకు రైతుబంధు ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ప్రతి రైతులకు రైతుబంధు ఇవ్వాలని సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు దేవిసింగ్, ముత్యాల నాగరాజు, శైలజ, సింగిల్‌విండో ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్యగౌడ్, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటేశం, దొడ్డి శ్రీశైలం, పానుగోతు సూర, నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, పెద్దిటి బుచ్చిరెడ్డి, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, ఢిల్లీ మాధవరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఉష్కాగుల రమేశ్, గుండెబోయిన వెంకటేశం, చీరిక అలివేలు, దేప మల్లారెడ్డి, వెంకటరామిరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, యాదగిరి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజా సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే వేముల వీరేశం
- ఎంపీటీసీలకు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన అందిస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన చివరి సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగి ఏడు నెలలు అవుతుందని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా అవసరాలను గుర్తించి ప్రజల కోసం అందించే కాంగ్రెస్ ది ప్రజా పాలన అని పేర్కొన్నారు. మండలంలో సాగునీరు అందించే బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఇప్పటికే ముఖ్య మంత్రి సహకారంతో మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి రూ.250 కోట్ల మంజూరు చేయించామ,ని త్వరలోనే 50 వేల ఎకరాల భూముల కు నిరందిస్తామని పేర్కొన్నారు. దాతల సహకారంతో ధర్మారెడ్డి కాలువ పనులను పూర్తి చేసేందుకు కసరత్తు మొదలు పెట్టామని చెప్పారు. ‚‚ పట్టణంలో జరుగుతున్న విస్తరణ పనులను నాణ్యమైన గా పూర్తి చేసే విధంగా ఇప్పటికే అధికారులతో రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారని చెప్పారు. నూతన మండలాల ఏర్పాటు మండలాల ప్రక్రియ మొదలైతే అమ్మనబోలు గ్రామాన్ని మండలంగా అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్, ఎంపిఓ సుధాకర్, మండల పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్, మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం

2019 జులై 4వ తేదీ నుంచి ప్రారంభమైన ఎంపీటీసీలు జడ్పిటిసిల పదవీకాలం నేటితో ముగిస్తుండడంతో చిట్టచివరి సమావేశంలో ఎంపీటీసీలకు ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఎంపీటీసీలను, శాలువా జ్ఞాపకాలతో ఘనంగా సన్మానించారు. మహిళా ఎంపిటిసి లకు చీరలు బహుమానంగా అందజేశారు.

ఐదేళ్ల పాలన సంతృప్తిని ఇచ్చింది : ఎంపీపీ

ఎంపిటిసిలుగా గెలిచిన నాటి నుంచి. నేటి వరకు ఐదేళ్ల పాలన ప్రజలకు సేవలు అందించడంలో సంతృప్తి అందించిందని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి గౌడ్, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్ రెడ్డి ముత్తయ్య కొంపెల్లి సైదులు, మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య దుబ్బాక పావని శ్రీధర్, సావిత్రి కుమారస్వామి , సమావేశంలో సంతృప్తి వ్యక్తం చేశారు.

సేవతోనే గుర్తింపు... ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతపల్లి : ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసినప్పుడే సమాజంలో ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఆదరణ ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ జడ్పిటిసి సభ్యుల పదవీకాలం ముగియడంతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార కోసం ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ముందుండాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో శ్రీనివాసరావు సహకార సంఘం చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ వైస్ ఎం పి పి పెద్ద బసక మాధవి జడ్పిటిసి సభ్యురాలు బొప్పని స్వర్ణలత వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు పెంచాలి

- ప్రయివేటు ఆస్పత్రులకు రోగులను పంపిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ సి. నారాయణరెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు వీలైనన్ని మరిన్ని మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆసుపత్రి వైద్యులకు సూచించారు.బుధవారం ఆయన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లో వివిధ విభాగాల అధిపతులతో ఆసుపత్రి పని తీరుపై సమీక్షించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద సేవలను పెంచాలని, అన్ని రకాల రోగులను ఆరోగ్యశ్రీ కింద చూడాలని, ఏ ఒక్క విభాగం నుండి రోగిని చూడలేదన్నమాట రాకుండా సేవలందించాలని అన్నారు. ప్రత్యేకించి ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వచ్చిన రోగులను ప్రైవేటు ఆసుపత్రిలో చూసినట్లుగానే చికిత్స అందించాలని , ఆస్పత్రి ప్రవేశంలోనే వారికి అవసరమైన సహాయం చేసేందుకు ప్రత్యేకించి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని ,ఇందుకుగాను ఇద్దరు మనుషలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ఎట్టి పరిస్థితులలో ప్రయివేటు ఆసుపత్రికి పంపించకూడదని, ఒకవేళ అలా పంపించినట్లయితే సంబంధిత డాక్టర్, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ పై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రయివేటు ఆస్పత్రుల నుండి రోగం బాగా ముదిరిన తర్వాత చివరి క్షణాలలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా ఎవరైనా పంపించినట్లయితే సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి పై సైతం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్యూటీ సమయంలో ప్రభుత్వ డాక్టర్లు ఏదైనా ప్రయివేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లయితే ఆ డాక్టర్ పై చర్య తీసుకోవడమే కాకుండా, సంబంధిత ప్రయివేటు ఆస్పత్రి పై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లను నియమించుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని, వీలైతే ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డిసిహెచ్ఎస్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లతో సంప్రదించి నియమించుకోవాలని చెప్పారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అటెండెన్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాలని, వీలైనంతవరకు ప్రజలకు మంచి సేవలు అందించేందుకు చూడాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు నిత్యానంద్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి, ప్రభుత్వ ప్రధానాస్పత్రి విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా

- డీసీసీబీ చైర్మెన్ సన్మానించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ -మునుగోడు



తమపై నమ్మకంతో అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పల కాపాడుకునే బాధ్యత నాది అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. డిసిసిబి చైర్మన్ గా ఎన్నికై కుంభం శ్రీనివాస్ రెడ్డి బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లగా శ్రీనివాస్ రెడ్డిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘం , సహకార బ్యాంక్ ద్వారా రైతులకు అవసరమైన అన్ని సేవలు అందించాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చైర్మన్‌గా ఎన్నుకునేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా ద్రోహి కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ యాదాద్రి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురిచంద్ర ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జి నాగేశ్వర్‌రావుకు మహిళామోర్చా తరపున వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి రోజుకో కొత్త కథ చెప్తూ కాలం వెళ్లదీస్తున్నారని, మహిళలకు ప్రతినెలా ఇస్తామన్న రూ.2500 ఇంతవరకు మొదలు కాలేదన్నారు.నవ వధువుకు రూ.లక్ష, తులం బంగారం, కాలేజీకి వెళ్లే వారికి స్కూటీ ఇస్తామని హామీలు ఇచ్చి ఈరోజుకు అమలు కాకపోవడాన్ని తెలంగాణా బీజేపీ మహిళా మోర్చ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు సుమిత్ర, జిల్లా కార్యదర్శి వైజయంతి, లక్ష్మీ, శ్రావణి, లాక్కకుల మాధవి, రేఖ, ఎం.లక్ష్మీ, నూనె మాధవి, రమా, మల్లిక, అర్చన, కీర్తి, కనకమ్మ శైలజ, రమ్య, రేణుకా,వెంకటలక్ష్మిలు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-రామన్నపేట



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సంఘమిత్ర భవనం వద్ద శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఫలితాలు దివాస్ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిసరాలను పరిశు భ్రపరిచారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, నాయకులు బండ మధుకర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సుర్వి మల్లేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మద్దపురి ఐలయ్య, కంభంపాటి శివరంజన్, కార్యదర్శులు రావుల నరేష్, ఎనూతుల సురేష్, బెజ్జంగి శివకుమార్ కోశాధికారి రాపర్తి గణేష్, దావూనూరి అజయ్, పాల్గొన్నారు.

ట్యాక్సీ స్టాండ్ యూనియన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ టాక్స్ స్టాండ్ యూనియన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. జూన్ 25న నిర్వహించిన ఎన్నికలలో మొత్తం పోలింగ్ అయిన ఓట్లు 131 కాగా ప్రత్యర్థిపై 102 ఓట్ల మెజారిటీతో గరిడేపల్లి రమేష్ గెలుపొందారు. అధ్యక్ష ఎన్నిక ముగిసిన అనంతరం కమిటీలో ఉపాధ్యక్షులుగా గుగులోతు వాసు, కార్యదర్శిగా చాపల శ్రీను, కార్యవర్గ సభ్యులుగా శంకర్, శేఖర్, హరీష్,సైదులు, ధర్మరాజు, నిస్సార్, గౌరవ సలహాదారులుగా ఆవుల శ్రీను, ఏపూరు రాము ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు షేక్ అల్తాఫ్ నవీన్ నరసయ్య ఉన్నారు.

కూనూరు గ్రామంలో వాటర్‌క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని కునూరు గ్రామంలో ఎంపీటీసీ పాశం శివానంద్ సొంత నిధులతో వాటర్‌క్యాన్లను ఏర్పాటు చేయగా , ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హాజరై వాటర్‌క్యాన్లను పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలో బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, మున్సిపల్‌చైర్మెన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్‌ఎంపీపీ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్‌యాదవ్, పార్టీమండల అధ్యక్షులు ఎలిమినేటికృష్ణారెడ్డి, జిల్లా నాయకులు నుచునాగయ్యయాదవ్, చీమలకొండూరు మాజీ సర్పంచ్ జీలుగు సతీష్, పవన్, వీరవెల్లి మాజీ సర్పంచ్ తంగలపల్లి శ్రీనివాసాచారి, స్వామి, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలుచేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని బీజేపీ పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతకింది కీర్తి కోరారు. హామీల అమలు చేయాలని కోరుతూ కలెక్టర్ హనుమంత్ కె.జెండగేను బుధవారం కలిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అర్చన, ఉపాధ్యక్షురాలు లక్ష్మి , జిల్లా కార్యదర్శి రమ ,బూత్ అధ్యక్షురాలు శైలజ, శ్రావణి, శోభ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండల కేంద్రంలో సోమవారం పద్మశాలి చేత సభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని క్రాంతి నగర్ చెందిన చింతకంది భాస్కర్ ఆరోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చిందకింది మురాహరి, చిక్క శ్రావణ్‌కుమార్, వంగరి శివకుమార్ , డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, బాలరాజు, సోమరాజు, దయాకర్,సీఎచ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు రెండవ విడత రాష్ట్ర కేబినెట్ విస్తరణలో మంత్రి పదవి రావాలని కోరుతూ బీర్ల అయిలయ్య అభిమాని చీర నరేష్ బద్రినాథ్ ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడకి వెళ్లి ఫ్లెక్సీ చూపిస్తూ పేదల పక్షపాతి , బడుగు బలహీన వర్గాల నేత బీర్ల ఐలయ్యకు మంత్రి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

రైట్ టు రీకాల్‌ను శాసనమండలిలో ప్రవేశపెడతా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-తుర్కపల్లి



రైట్ టురీకాల్‌ను శాసనమండలిలో ప్రవేశపెడతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న(అలియాస్ చింతపండు నవీన్‌కుమార్) అన్నారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల ఆత్మీయ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో రైట్ టు రీకాల్ వలన ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ఐదేండ్లలో ప్రజలకు సేవ చేయని నాయకులను వెంటనే రైట్ టురీకాల్ చేసి ప్రజాప్రతినిధుల అధికారం నుండి తొలగించే పద్ధతిని రైట్ టురీకాల్ అంటారన్నారు.ఈ పద్ధతి ద్వారా ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు ఎన్నికల్లో నిలబడే ముందు ప్రజాసేవ చేసే గుణం, లక్షణాలు ఉన్న వారే రాజకీయంలోకి వచ్చి ప్రజలకు సేవ చేస్తారన్నారు.సేవ చేయని రాజకీయ నాయకులకు బదులు అధికారులు వ్యవస్థను తీసుకొని వచ్చి అధికారులే పాలన చేసే విధంగా రాబోవు కాలంలో కషి చేసానన్నారు.ప్రజా ప్రతినిధులు ఎన్నుకున్న తర్వాత ఐదేళ్లు పాలన చేయకుండా ఉండే నాయకులకు తగిన విధంగా గుణపాఠం జరుగుతుందని, ఇలాంటి పద్ధతులు విదేశాల్లో విజయవంతం అవుతున్నట్టు తెలిపారు.ఈ వ్యవస్థ రాబోయే కాలంలో మనదేశం, రాష్ట్రంలో విజయవంతం అవుతుందన్నారు.గ్రామాల్లో విద్య, వైద్యానికి పెద్దపీట వేసి ప్రజలను అన్ని విధాలుగా ముందుకు తీసుకొచ్చే అభివద్ధి చేస్తానని తెలిపారు.తాను చదువుకున్న తన సొంత గ్రామమైన మాదాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు తన నిధులనుండి రూ.50 లక్షలు వెచ్చించి మోడల్‌హైస్కూల్‌గా తయారు చేస్తున్నట్టు తెలిపారు. అందుకుగాను తన వంతుగా తన తండ్రి పేరు మీద రూ.5లక్షలు అందజేశారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ,ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జెడ్పీ వైస్‌చైర్మెన్ ధనావత్ బిక్కునాయక్,వైస్‌ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్,ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మీబాయి, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు ఇన్నారెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కర్నాకర్,మోహన్ బాబనాయక్ ,కోమటిరెడ్డి సంతోష భాస్కర్‌రెడ్డి, ప్రతిభరాజేష్‌నాయక్, బోళ్ల కనకమహాలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్ పాల్గొన్నారు.

వినయ్‌సింగ్ క్రికెట్ కోచింగ్ ఇనిస్టిట్యూట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ని రాయగిరి వద్ద ఏర్పాటు చేసిన వినయ్‌సింగ్ క్రికెట్‌కోచింగ్ ఇనిస్టిట్యూట్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడారంగంలో ముందు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ చింతల కృష్ణయ్య, 4 వార్డు కౌన్సిలర్ నాయిని పూర్ణచందర్, నాయకులు అవైస్‌చిస్తీ, కృష్ణారెడ్డి, పల్లెర్లయాదగిరి, ఎండి.ఫసియోద్దీన్, నీరజ్‌కుమార్, గ్రామ యువకులు సుధగాని మధు, మందా రఘుమారెడ్డి, ఆవనగంటి శ్రావణ్, ముత్యాల ఆంజనేయులు, అవిశెట్టి నవీన్, బద్రి పాల్గొన్నారు.





ఎంపీటీసీ విజయకు సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామపంచాయతీ బుధవారం, త్వరలో పదవి కాలం పూర్తి కాబోతున్న నేపథ్యంలో ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్యను గ్రామస్తులు, అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఐదేండ్లపాటు మల్లాపురం ఎంపీటీసీగా ప్రజాసేవ చేసిన కర్రె విజయ వీరయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.పదవికే వన్నె తెచ్చే వ్యక్తిత్వం వారిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనకు కృషి చేయాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ అన్నారు. డాక్టర్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని ఆలేరు మండలకేంద్రంలో బుధవారం జూలై 3న క్లీన్ ఇండియా, హెల్తీ ఇండియా కార్యక్రమాల స్ఫూర్తితో ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కొన్నేండ్లుగా బస్టాండ్ ప్రాంతాన్ని రోజు పొద్దున్నే వచ్చి పరిశుభ్రంగా ఉండేలా పని నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికురాలిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ అసెంబ్లీ కన్వీనర్ కానుగంటి శ్రీనివాస్, పసుపునూరి వీరేశం, సముద్రాల శ్రీనివాస్, తునికి దశరథ, కళ్లెం రాజు, ఎలుగల వెంకటేష్ ,వడ్డెమాను నరేందర్, కుడికాల మురళి,అయిలి సందీప్, సదానందం, కంతులశంకర్, పడమటి స్వామి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

మండలకేంద్రానికి చెందిన పదకొండవ వార్డు సభ్యురాలు భర్త తరి సూరయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొని బుధవారం కుటుంబాన్ని బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా నిడమానూరు మండలం వడ్డెర గూడెం గ్రామానికి చెందిన గోగుల వెంకన్నకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కలసాని చంద్రశేఖర్ యాదవ్,వంగాల భాస్కర్ రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, అనుముల కోటేష్,అబ్దుల్ కరీం,గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం లింగస్వామి షేక్ ముస్తాఫ, వెంకన్న యాదవ్,కున్ ర తేరా అఖిల్ రెడ్డి, నితిన్,వంగాల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.